Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 143 | హైదరాబాద్ | బుధవారం 15 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR




## మహిళా రిజర్వేషన్లతో చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం

మహిళల భాగస్వామ్యంతో 'వికసిత్ భారత్'సాధ్యం
మీ స్థానిక ఎంపీలకు లేఖ రాయండి
ప్రత్యేక సమావేశాల్లో పాల్గొనేలా ప్రోత్సహించండి
మహిళలకు ప్రధాని మోదీ లేఖ

న్యూఢిల్లీ: లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభలకు జరిగే ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లను పూర్తిస్థాయిలో అమలు చేస్తే భారత ప్రజాస్వామ్యం మరింత బలోపేతమై, చైతన్యవంతంగా మారుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు కోటా అమలు చేయబోతున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు మహిళలకు మంగళవారం లేఖ రాశారు. లేఖను 'ఎక్స్'లో

- మిగతా 2వ పేజీలో




# హైబ్రిడే కావాలి

## లోక్‌సభ సీట్ల పెంపులో ఈ విధానాన్నే అనుసరించాలి

దామాషా ప్రకారం సీట్లు పెంచితే దక్షిణాదికి అన్యాయం
జనాభా విస్ఫోటనం ఉన్న ఉత్తరాది-మధ్య రాష్ట్రాలకే లాభం
అందుకే 50% జనాభా.. 50% ఆర్థికాభివృద్ధి ప్రకారం పెంచాలి
ఈ అంశంపై ఏకాభిప్రాయ సాధనకు భేటీ నిర్వహించాలి
ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ
పునర్విభజన బిల్లు అడ్డుకోవాలని దక్షిణాది సీఎంలకూ లేఖలు

2లో

16 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో 131వ రాజ్యాంగ సవరణ బిల్లుతో పాటు నియోజకవర్గాల పునర్విభజన బిల్లు-2026 ను కేంద్రం ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో సీఎం రేవంత్ మంగళవారం ప్రధాని మోదీకి బహిరంగ లేఖ రాశారు.



## 'ఉత్త'రాదే.. కరువు ముప్పు!

- ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్షాభావం
- దక్షిణ, తూర్పు, మధ్య జిల్లాల్లో సాధారణ వర్షాలు
- నైరుతి సీజన్ ముందస్తు ఐఎండీఅంచనాలు విడుదల
- భారీగా పెరిగిన గరిష్ట ఉష్ణోగ్రతలు
- అత్యధికంగా ఆదిలాబాద్‌లో 43.3 డిగ్రీలు నమోదు

హైదరాబాద్: రాష్ట్రంలో నైరుతి సీజన్ వానలు సాధారణ స్థితిలోనే ఉంటాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. దక్షిణ, తూర్పు, మధ్య తెలంగాణ జిల్లాల్లో సాధారణ స్థితిలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు.. కొన్నిచోట్ల మాత్రం సాధారణం కంటే తక్కువ వర్షాలు కూడా నమోదు

- మిగతా 2వ పేజీలో




## బిహార్ సీఎంగా సమ్రాట్

### నేడు ప్రమాణం.. నితీశ్ రాజీనామా

పట్నా: బిహార్ తదుపరి ముఖ్యమంత్రిగా బీజేపీ నేత, ప్రస్తుత డిప్యూటీ సీఎం సమ్రాట్ చౌదరి(57) బాధ్యతలు చేపట్టనున్నారు. జేడీయూ చీఫ్, సీఎంగా రెండు దశాబ్దాలపాటు కొనసాగిన నితీశ్ కుమార్(75) మంగళవారం పదవికి రాజీనామా చేశారు. అనంతరం బీజేపీ చీఫ్ నితిన్ నబీన్, తదితరుల సమక్షంలో జరిగిన బీజేపీ శాసనసభా పక్షం ఉపముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరిని తమ నేతగా ఎన్నుకుంది. ఆపై, ఎన్డీఏ పక్షం ఎమ్మెల్యేల భేటీలో చౌదరిని ఏకగ్రీవంగా తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. బిహార్ తదుపరి సీఎంగా సమ్రాట్ చౌదరి బుధవారం ఉదయం 11 గంటలకు ప్రమాణం చేయనున్నారని కేంద్ర మంత్రి నిత్యానంద్ రాయ్ ప్రకటించారు. ఆయనతోపాటు మంత్రులుగా కొందరు ప్రమాణం చేసే అవకాశముందన్నారు. కాగా, స్వయంగా నితీశే తనను శాసనసభా పక్ష నేతగా ప్రతిపాదించారని అనంతరం చౌదరి మీడియాకు తెలిపారు. సమ్రాట్ చౌదరికి బీజేపీ చీఫ్ నితిన్ నబీన్ అభినందనలు

- మిగతా 2వ పేజీలో

# రెండు రోజుల్లో మళ్లీ చర్చలు!: ట్రంప్

అమెరికాది బాధ్యతారాహిత్యం
హోర్ముజ్ దిగ్బంధంపై చైనా

వాషింగ్టన్/బీజింగ్/బీరూట్: పశ్చిమాసియాలో యుద్ధానికి తెర దించే దిశగా అమెరికా, ఇరాన్ నడుమ రెండో దఫా చర్చలు జరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. అవి బహుశా వచ్చే రెండు రోజుల్లో జరగవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం న్యూయార్క్ పోస్ట్ వార్తా సంస్థతో పేర్కొన్నారు. తొలి దశ మాదిరిగానే ఈ చర్చలకు కూడా పాక్ రాజధాని ఇస్లామాబాదే వేదిక కానున్నట్టు వెల్లడించారు. పాక్ సైన్యాధిపతి అసీం మునీర్ కృషి వల్లే ఇది సాధ్యపడుతోందంటూ ట్రంప్ ప్రశంసించారు. ఆదివారం జరిగిన తొలి దఫా చర్చలు విఫలమవడం తెలిసిందే. "రెండో దఫా చర్చలకు ఇరాన్ కూడా అంగీకరించింది. ఆ దేశ ఓడరేవులన్నింటినీ అమెరికా దిగ్బంధించిన కారణంగానే దిగొచ్చి?చంది" అని ఫాక్స్ న్యూస్ పేర్కొంది.

గత 24 గంటల్లో హోర్ముజ్ జలసంధితో పాటు ఆ దేశ రేవులన్నింటినీ పూర్తిగా దిగ్బంధించినట్టు యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఈ ఆపరేషన్‌లో 10 వేల మందికి పైగా సైనికులు, 18 యుద్ధ నౌకలు, 100కు పైగా యుద్ధ విమానాలు పాల్గొంటున్నట్టు తెలిపింది. అయితే

- మిగతా 2వ పేజీలో





## రాష్ట్రం వచ్చి 12 ఏళ్లయినా పురోగతిలేదు

### అంబేడ్కర్ ఆకాంక్ష అమలు కావడం లేదు

ఆర్టికల్ 3 వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది
ఈ భూమిపై అంబేడ్కర్ వ్యతిరేకి రేవంత్‌రెడ్డి
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): సోషలిజం వర్ధిల్లాలన్న అంబేడ్కర్ ఆకాంక్ష దురదృష్టవశాత్తు తెలంగాణలో అమలు కావడంలేదని, ప్రత్యేక రాష్ట్రం వచ్చి 12 ఏళ్లు గడిచినా ఎటువంటి పురోగతి సాధించలేదని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ది యునైటెడ్ ఫోరం ఫర్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో సోమవారం అర్ధరాత్రి 12 గంటలకు ట్యాంక్ బండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికీ దళితులు, మహిళలపై ఆకృత్యాలు పెరిగిపోవటం ఆందోళన కలిగిస్తోందని, రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్ కట్టినా దళితులకు చెందిన అసైన్డ్ భూములనే ప్రభుత్వాలు లాక్కుంటున్నాయని ఆమె విమర్శించారు. బాబాసాహెబ్ అంటేనే ధైర్యమని, ఆయన ఇచ్చిన ధైర్యంతో పేదల పక్షాన ప్రభుత్వంపై పోరాటం చేస్తామని చెప్పారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం అంబేడ్కర్ భిక్ష అని, రాజ్యాంగంలో ఆర్టికల్ 3 వల్లే ఈ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమయిందని పేర్కొన్నారు. ఈ భూమ్మీద అంబేడ్కర్ వ్యతిరేకి ఎవరైనా ఉన్నారంటే.. అది సీఎం రేవంత్‌రెడ్డి మాత్రమేనన్నారు. బాబాసాహెబ్ జయంతి సందర్భంగానైనా ఈ ముఖ్యమంత్రికి బుద్ధి వచ్చి పేదలకు న్యాయంచ్ఛస పరిస్థితి రావాలని ఆకాంక్షించారు. నల్లమలలోని సహజ సంపదను కొల్లగొట్టేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చెంచులను బలిచేస్తున్నాయని కవిత ఆరోపించారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఆమ్రాబాద్ మండలం కడిచింతల, సార్లపల్లి చెంచుపెంటల్లో 200కుపైగా చెంచు కుటుంబాలను బలవంతంగా తరలించేందుకు

- మిగతా 2వ పేజీలో



## నకిలీ సీఐఎస్ఎఫ్ అధికారి హల్చల్

పెళ్లి పేరుతో 67 మహిళలకు మోసం
శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్ట్

(సయ్యద్ ముజీబ్ అక్తర్, ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో నకిలీ సీ ఐ ఎస్ ఎఫ్ అధికారిగా హల్చల్ సృష్టించిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. సీ ఐ ఎస్ ఎఫ్ దుస్తులు ధరించి, తాను అధికారిగా చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తూ తిరుగుతున్న బాలకృష్ణ అనే వ్యక్తి చర్యలు వెలుగులోకి వచ్చాయి. పోలీసుల

- మిగతా 2వ పేజీలో



## మహిళా రిజర్వేషన్ బిల్లుపై రాజకీయం వద్దు

సీఎం అవగాహన లోపంతో మాట్లాడుతున్నారు
కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, మాదాపూర్: మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో రాజకీయం చేయవద్దని... సీఎం రేవంత్‌రెడ్డి అవగాహనా లోపంతో ఈ బిల్లుపై లేనిపోనివి మాట్లాడుతున్నారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. సోమవారం హైదరాబాద్ మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన మైనింగ్ రోడ్ షో కార్యక్రమానికి హాజరైన కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. "పార్లమెంట్, అసెంబ్లీలో

- మిగతా 2వ పేజీలో

# నకిలీ సీఐఎస్ఎఫ్ అధికారి హల్చల్

(మొదటి పేజీ తరువాయి)

వివరాల ప్రకారం, మ్యాట్రిమొనీ డాట్‌కామ్ ద్వారా పోలీస్ అధికారుల వేషంతో యువతులకు పరిచయం పెంచుకుని, పెళ్లి పేరుతో డబ్బులు వసూలు చేస్తూ ఇప్పటివరకు 67 మంది మహిళలను మోసం చేసినట్లు గుర్తించారు. ఈ ఘటనపై ఫిర్యాదులు రావడంతో పోలీసులు ప్రత్యేక దర్యాప్తు చేపట్టి, శ్రీకాకుళం జిల్లాకు చెందిన బాలకృష్ణను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు సీ ఐ ఎస్ ఎఫ్ యూనిఫాం ధరించి, తనను నిజమైన అధికారిగా నమ్మించి మోసాలకు పాల్పడినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం అతనిపై కేసు నమోదు చేసి, మరింత సమాచారం కోసం విచారణ కొనసాగిస్తున్నారు. ఇంకా ఎవరైనా బాధితులు ఉన్నారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రజలు అపరిచిత వ్యక్తులను నమ్మే ముందు వారి వివరాలను పూర్తిగా ధృవీకరించుకోవాలని, ముఖ్యంగా మ్యాట్రిమొనీ వెబ్‌సైట్ల ద్వారా పరిచయమయ్యే వ్యక్తుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు.

## రాష్ట్రం వచ్చి 12 ఏళ్లయినా పురోగతిలేదు

(మొదటి పేజీ తరువాయి)

ఒత్తిడి చేస్తున్నారన్నారు. చెంచులను అడవికి దూరంచ్చస ప్రయత్నాలు మానుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. రాజస్థాన్‌లోని అజ్మీర్ దర్గాకు కవిత చాదర్ పంపారు. తెలంగాణలో రాజకీయ శక్తిగా జాగృతి ఆవిర్భవించబోతున్న నేపథ్యంలో ఖ్వాజా గరీబ్ నవాజ్ ఆశీస్సులు తీసుకోవడానికి చాదర్ పంపుతున్నామన్నారు.

## బిహార్ సీఎంగా సమ్రాట్

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. రాజ్యసభకు వెళ్లాలనుకుంటున్నట్లు గత నెలలో నితీశ్ ప్రకటించినప్పటి నుంచి తదుపరి సీఎంగా సమ్రాట్ చౌదరి పేరే ప్రముఖంగా వినిపించింది. పలువురు బీజేపీ సీనియర్ నేతలు ఆయనకు మద్దతు ప్రకటించారు. మంగళవారం జరిగిన కీలక భేటీలో డిప్యూటీ సీఎం విజయ్ సిన్హా, సీనియర్ నేతలు మంగళ్ పాండే, దిలీప్ జైశ్వాల్, రేణు దేవి సీఎల్పీ నేతగా సమ్రాట్ పేరును ప్రతిపాదించగా కేంద్ర పరిశీలకుడిగా హాజరైన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆమోదం తెలిపారు. బీజేపీ శాసనసభా పక్ష నేతగా సమ్రాట్ చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

## రెండు రోజుల్లో మళ్లీ చర్చలు!: ట్రంప్

(మొదటి పేజీ తరువాయి)

చమురు, రసాయనాలను తీసుకెళ్తున్న రిచ్ స్టారీ అనే నౌక మంగళవారం హోర్ముజ్‌ను దాటినట్టు సమాచారం. హోర్ముజ్ జలసంధిని తెరిపించే లక్ష్యంతో శుక్రవారం పారిస్‌లో జరిగే సదస్సుకు బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్ అధ్యక్షత వహించనున్నారు. మరోవైపు హోర్ముజ్‌ను అమెరికా దిగ్బంధించడాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. దాన్ని ప్రమాదకరమైన, బాధ్యతారహిత చర్యగా అభివరి?ణంచింది. అమెరికా, ఇరాన్ తక్షణం పూర్తిస్థాయి కాల్పుల విరమణ పాటించాలని సూచించింది. ఇరాన్‌కు సైనికంగా సాయపడుతున్నామన్న ట్రంప్ ఆరోపణలను ఖండించింది. తమపై టారిఫ్‌లు పెంచితే దీటుగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించింది. పశ్చిమాసియాలో అన్ని దేశాల సార్వభౌమత్వాన్నీ, భద్రతను, ప్రాదేశిక సమగ్రతను గౌరవించాల్సిన అవసరముందని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అభిప్రాయపడ్డారు. పశ్చిమాసియా యుద్ధంపై ఆయన స్పందించడం ఇదే తొలిసారి.

### ఇజ్రాయెల్, లెబనాన్ చర్చలు

ఇజ్రాయెల్, లెబనాన్ 33 ఏళ్ల అనంతరం తొలిసారి ప్రత్యక్ష చర్చలకు దిగాయి. అమెరికాలోని ఇరు దేశాల రాయబారులు మంగళవారం వాషింగ్టన్‌లో సన్నాహక చర్చలు జరిపారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఐరాసలో అమెరికా రాయబారి మైక్ వాల్జ్ కూడా వాటిలో పాల్గొన్నారు. నెల రోజులుగా లెబనాన్‌పై ఇజ్రాయెల్ భారీగా దాడులు చేస్తుండటం తెలిసిందే. వాటికి తెర దించడమే లక్ష్యంగా చర్చలు జరుగుతున్నాయి. అయితే వాటి ఫలితాలకు కట్టుబడి ఉండబోమని లెబనాన్ సాయుధ మిలిటెంట్ సంస్థ హెజ్బొల్లా ప్రకటించింది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు మంగళవారం కూడా కొనసాగాయి. ఇజ్రాయెల్‌పై ప్రతి దాడులకు దిగినట్టు హెజ్బొల్లా పేర్కొంది.



## ట్రంప్ తదుపరి గురి మలకా జలసంధి!

వాషింగ్టన్: హర్మూజ్ జల సంధిపై పట్టు సాధించేందుకు తంటాలు పడుతున్న అమెరికా మరో కీలక జల మార్గమైన మలాకా జల సంధిలోనూ తనకు ఎదురు లేకుండా చూసుకునేందుకు పావులు కదుపుతోంది. ఈ ఆలోచనతోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ జల సంధి విషయంలో ఇండోనేసియాతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అమెరికా, ఇండోనేసియా దేశాల రక్షణ మంత్రులు రహస్యంగా భేటీ కావడం వెనుక ఆంతర్యం ఇదేనని తెలిసింది. మలాకా జల సంధి ఇండోనేసియా, మలేసియా, సింగపూర్‌ల మీదుగా సాగుతుంది. ఇది భారత్‌కూ చేరువలో ఉంది. సోమవారం అమెరికా, ఇండోనేషియాల మధ్య ఒక ప్రధాన రక్షణ సహకార ఒప్పందం కుదిరింది. ప్రపంచ వాణిజ్యంలో 40 శాతం మలక్కా జల సంధి మీదుగా సాగుతోంది. హర్మూజ్ నుంచి ప్రధానంగా చమురు, ఎరువుల రవాణా జరుగుతుండగా మలాకా మార్గంలో చమురు దిగుమతులతోపాటు కార్లు, సెమీకండక్టర్లు, యంత్ర సామగ్రి తదితర వస్తువులన్నీ రవాణా అవుతున్నాయి. చైనా, జపాన్‌ల ఎగుమతి దిగుమతులకు మలాకా ప్రధాన ఆలంబన.. హర్మూజ్, మలాకా జల సంధులపై పట్టు సాధిస్తే ఆసియా ఎగుమతి, దిగుమతి మార్గాలపై వాషింగ్టన్ ఆధిపత్యం సాధించినట్లే అవుతుంది. హర్మూజ్ కంటే మలాకా జల సంధి చైనాకు ప్రధానం. అందుకే అక్కడ అమెరికా ఉనికిని బీజింగ్ చూస్తూ ఊరుకునే అవకాశం లేదు. చైనా ఇటీవల పసిఫిక్, హిందూ మహా సముద్రాల్లో, మలాకా జల సంధికి సమీపంలో భారీ ఎత్తున సముద్ర మ్యాపింగ్, పర్యవేక్షణ కసరత్తులు చేపట్టింది. అమెరికా లక్ష్యం నెరవేరడం అంత సులభం కాదు. మలాకా జల సంధిలో సముద్ర సరిహద్దులు, చిన్న దీవుల నియంత్రణ విషయంలో ఇండోనేసియా, సింగపూర్‌ల మధ్య వివాదాలున్నాయి. అమెరికాకు మిత్రదేశమైన సింగపూర్.. ఈ జల సంధివల్ల కలిగే వ్యాపార ప్రయోజనాల్లో సింహభాగాన్ని పొందుతోంది. భారతదేశ వాణిజ్యంలో సుమారు 55 శాతం మలక్కా జల సంధి మీదుగానే జరుగుతోంది. ఈ జల సంధి ప్రారంభ బిందువు అండమాన్ నికోబార్ దీవుల దక్షిణ కొసకు చాలా దగ్గరగా ఉండటం చైనాకు ఆందోళన కలిగించే విషయం. పోర్ట్ బ్లెయిర్ నుంచి మలక్కా జల సంధిని చేరుకోవడానికి 24 గంటల కంటే తక్కువ సమయం పడుతుంది. హిందూ మహా సముద్ర ప్రాంతంలో చైనాకు వ్యతిరేకంగా భారత్‌ను బలోపేతం చేయడానికి గత అమెరికా అధ్యక్షులు మొగ్గు చూపడం వెనుక ఇదే ఒక ప్రధాన కారణం. కాబట్టి ఈ జల సంధిలో అమెరికా చేసే ఏ ప్రయత్నానికైనా భారత్ సహకారం అవసరం.

# హైబ్రిడే కావాలి

## లోక్‌సభ సీట్ల పెంపులో ఈ విధానాన్నే అనుసరించాలి

- దామాషా ప్రకారం సీట్లు పెంచితే దక్షిణాదికి అన్యాయం
- జనాభా విస్ఫోటనం ఉన్న ఉత్తరాది-మధ్య రాష్ట్రాలకే లాభం
- అందుకే 50% జనాభా.. 50% ఆర్థికాభివృద్ధి ప్రకారం పెంచాలి
- ఈ అంశంపై ఏకాభిప్రాయ సాధనకు భేటీ నిర్వహించాలి
- ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ
- పునర్విభజన బిల్లు అడ్డుకోవాలని దక్షిణాది సీఎంలకూ లేఖలు

హైదరాబాద్: 'ప్రొరాటా (దామాషా) పద్ధతిలో లోక్‌సభ సీట్ల సంఖ్యను ప్రస్తుతమున్న 543 నుంచి 850కి పెంచితే జనాభా నియంత్రణను పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయంగా తీవ్ర అన్యాయం జరుగుతుంది. కేంద్ర నిధుల కేటాయింపుల్లో ఇప్పటికే వివక్షకు గురవుతున్న దక్షిణాది రాష్ట్రాలకు ఇది మరో ఎదురుదెబ్బ అవుతుంది. దేశ ఆర్థిక వికాసానికి గణనీయంగా సహకారం అందించే దక్షిణాదికి ప్రాధాన్యం, ప్రాతినిధ్యం పార్లమెంటులో తగ్గిపోతుంది. జనాభా విస్ఫోటనం ఉన్న ఉత్తరాది-మధ్యభారత రాష్ట్రాలు లాభపడతాయి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రొరాటాకు బదులు హైబ్రిడ్ మోడల్‌లో నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ విషయంలో దక్షిణాదికి అన్యాయం జరగకుండా జాతీయ స్థాయిలో విస్తృత చర్చల కోసం వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు, ఏకాభిప్రాయ సాధనతోనే ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో 131వ రాజ్యాంగ సవరణ బిల్లుతోపాటు



నియోజకవర్గాల పునర్విభజన బిల్లు-2026ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం ప్రధాని మోదీకి బహిరంగ లేఖ రాశారు. దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తుపై ప్రభావం కలిగించే అంశమైనందున బాధ్యతతో అత్యవసరంగా ఈ లేఖ రాసినట్లు పేర్కొన్నారు.

### దక్షిణాది రాష్ట్రాలు బలహీనపడతాయి..

'లోక్‌సభ స్థానాల పెంపుతో దక్షిణ రాష్ట్రాలపై పడే ప్రభావాన్ని కేంద్రం పూర్తిగా విశ్లేషించలేదు. తెలంగాణ సహా దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి, కేరళ దశాబ్దాలుగా జనాభా నియంత్రణ, ఆరోగ్యం, మానవ అభివృద్ధి రంగాల్లో కృషి చేశాయి. జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగా చర్యలు తీసుకున్నాయి. ప్రొరాటా పద్ధతిలో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలనే ప్రతిపాదనతో ఈ రాష్ట్రాలన్నీ నిర్మాణాత్మకంగా నష్టపోయి రాజకీయంగా బలహీనపడతాయి. ప్రొరాటా మోడల్ కేవలం గణాంకాల మార్పుగా కాకుండా రాజకీయ అసమతుల్యతకు దారితీస్తుంది. ప్రొరాటా మోడల్‌ను దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించవు. ఈ అంశంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉత్పన్నమవుతుంది. అందుకే అందరికీ న్యాయం జరిగేలా ఒక స్థిరమైన పరిష్కారం అవసరం. ఈ విషయంలో హైబ్రిడ్ మోడల్ ఒక ప్రత్యామ్నాయంగా ఉంటుంది. అందరి ప్రాతినిధ్యంతోపాటు అన్ని రాష్ట్రాల సహకారాన్ని ఈ మోడల్ సమతౌల్యం చేస్తుంది' అని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు సూచించిన 50 శాతం-- 50 శాతం విధానాన్ని ఉదాహరణగా ప్రస్తావించారు. హైబ్రిడ్ మోడల్ ప్రకారం కొత్తగా పెంచే సీట్లలో సగాన్ని ప్రొరాటా పద్ధతిలో... మిగతా సగం సీట్లను రాష్ట్రాల ఆర్థిక భాగస్వామ్యం (జీఎస్‌డీపీ), అభివృద్ధి ప్రమాణాల ఆధారంగా కేటాయించాలని సూచించారు.

### ప్రస్తుత సీట్లలోనే రిజర్వేషన్ అమలు చేయాలి

మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఏఐసీసీ సంపూర్ణ మద్దతిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ సీట్లతోపాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను యథాతథంగా వెంటనే అమలు చేయాలని ప్రధాని మోదీని సీఎం కోరారు. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి గతంలో సీట్ల సంఖ్య పెంచకుండా కేవలం నియోజకవర్గాల సరిహద్దులను మారుస్తూ డీలిమిటేషన్ నిర్వహించినట్లు గుర్తుచేశారు. ఇప్పుడు కూడా దేశవ్యాప్తంగా అలాంటి ప్రక్రియను చేపట్టవచ్చని.. అందుకు పూర్తి మద్దతు ఇస్తామని సీఎం స్పష్టం చేశారు. హైబ్రిడ్ మోడల్‌పై ద్వారా అభివృద్ధి చెందిన రాష్ట్రాలు నష్టపోకుండా ఉండటంతోపాటు ప్రజాస్వామ్య ప్రాతినిధ్య సూత్రం అమలవుతుందన్నారు. ఈ అంశంపై విస్తృత స్థాయిలో చర్చలు జరిపి అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలతో కలిసి ఏకాభిప్రాయానికి రావాలని కోరారు. దేశ బలం భిన్నత్వంలో ఏకత్వమని.. ఇలాంటి కీలక నిర్ణయాలు ఆ ఐక్యతను చాటేలా ఉండాలని సూచించారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ అందరికీ న్యాయం చేసే పరిష్కారాన్ని కనుగొంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### దక్షిణాది రాష్ట్రాల సీఎంలకు రేవంత్ లేఖ

లోక్‌సభ సీట్లను ప్రొరాటా పద్ధతిలో పెంచే ప్రతిపాదనను దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకించాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన తమిళనాడు సీఎం ఎం.కె. స్టాలిన్, ఏపీ సీఎం చంద్రబాబు, కేరళ సీఎం పినరయి విజయన్, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, పుదుచ్చేరి సీఎం ఎన్.రంగస్వామిలకు వేర్వేరుగా బహిరంగ లేఖలు రాశారు. లోక్‌సభ సీట్లను 850కి ప్రొరాటా పద్ధతిలో పెంచితే దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యం తగ్గిపోతుందని.. దేశాభివృద్ధిలో భాగం పంచుకుంటున్న రాష్ట్రాలు నష్టపోతూ జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు లాభపడే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే అన్ని రాష్ట్రాలకు న్యాయం జరిగేలా హైబ్రిడ్ మోడల్‌ను పరిశీలించాలని.. ఈ అంశంపై రాష్ట్రాలు ఐక్యంగా ముందుకు రావాలని రేవంత్ కోరారు.

## మహిళా రిజర్వేషన్లతో చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం



(మొదటి పేజీ తరువాయి)

పోస్టుచేశారు. విధానాల రూపకల్పన, కీలక నిర్ణయాల్లో మహిళామణులు క్రియాశీలక పాత్ర పోషిస్తే 'వికసిత్ భారత్'దిశగా మన ప్రయాణం మరింత బలం పుంజుకుంటుందని వెల్లడించారు. అందువల్ల మన అభివృద్ధి పథానికి మరింత ఊపునిచ్చేందుకు చేయగలిగినదంతా చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ విషయంలో మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమని అభిప్రాయపడ్డారు. 2023లో 'నారీశక్తి వందన్ అధినియం' ఆమోదానికి దారితీసిన పరిణామం ఇదేనని వివరించారు. వచ్చే ఎన్నికల్లో చట్టం అమలుకు వీలుగా రాజ్యాంగ సవరణ తీసుకొస్తున్నట్లు తెలిపారు. మహిళల ఇప్పటికే బహుళ రంగాల్లో రాణిస్తున్నారని, చట్టసభల్లోనూ భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు.

### బిల్లు ఆమోదం కోసం మహిళల ఎదురు చూపులు

'నారీశక్తి వందన్ అధినియం'సవరణను ఈ నెల 16 నుంచి మూడు రోజులపాటు జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో తప్పనిసరిగా ఆమోదించాలని ప్రధాని మోదీ వెల్లడించారు. ఏమాత్రం ఆలస్యం జరిగినా మహిళలకు అన్యాయం చేసినట్లే అవుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందడం కోసం దేశంలోని మహిళలంతా ఎదురు చూస్తున్నారని తాను కచ్చితంగా నమ్ముతున్నట్లు తెలిపారు. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని సాధ్యమైనంత త్వరగా పెంచడం చాలా ముఖ్యమని, అందుకోసం అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. చట్టబద్ధంగా దక్కాల్సిన హక్కుల కోసం ఆడబిడ్డలను ఇంకా వేచి ఉండేలా చేయలేమని తెలిపారు. లోక్‌సభ, అసెంబ్లీలో మహిళల గళం బలపడినప్పుడు ప్రజాస్వామ్య గళం కూడా బలపడుతుందన్నారు. పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం కోసం కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నామని మోదీ స్పష్టంచేశారు. స్థానిక ఎంపీలకు లేఖలు రాసి, చరిత్రాత్మక ప్రత్యేక సమావేశాల్లో తప్పనిసరిగా పాల్గొనేలా ప్రోత్సహించాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు. శతాబ్దాల పాటు పెనుప్రభావం చూపే గొప్ప పని చేయబోతున్నారంటూ ఎంపీలకు గుర్తు చేయాలని కోరారు. ఇది కచ్చితంగా వారిలో స్ఫూర్తిని నింపుతుందని ప్రధాని మోదీ వెల్లడించారు. చట్టసభల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు గత మూడు, నాలుగు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరిగినప్పటికీ అవి ఆశించిన ఫలితం ఇవ్వలేదని గుర్తుచేశారు. ప్రస్తుతం నారీశక్తి వందన్ అధినియం పట్ల మహిళల్లో అపారమైన ఉత్సాహం కనిపిస్తోందని పేర్కొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుపై రాజకీయం వద్దు

(మొదటి పేజీ తరువాయి)



మహిళలకు 33% రిజర్వేషన్ల కల్పనకే ప్రధాని మోదీ ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. దశాబ్దాలపాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్లపై ఎప్పుడూ సానుకూలంగా స్పందించలేదు. ఈ బిల్లును అమలు చేయాలంటే నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి. ఎస్సీ, ఎస్టీ కేటగిరీల్లో కూడా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాల్సి ఉన్నందున పునర్విభజన లేకుండా సాధ్యం కాదు. 2011 జనాభా లెక్కల ప్రకారం.. సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలోని కమిటీ ద్వారా నిష్పక్షపాతంగా పునర్విభజన ప్రక్రియ జరుగుతుంది. ఇందుకు కనీసం రెండేళ్ల సమయం పడుతుంది. జనాభా ప్రాతిపదికన దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గి అన్యాయం జరుగుతుందన్న ప్రచారం సరికాదు. మోదీ ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సమన్యాయం చేసేందుకు కృతనిశ్చయంతో ఉంది. పునర్విభజన తర్వాత చప్రాసీ జాబ్ కూడా రాదంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నా. పదవుల కోసం దిల్లీకి డబ్బులు మోస్తూ తిరుగుతున్నది రేవంత్ తప్ప భాజపాలో అలాంటి సంస్కృతిలేదు" అని పేర్కొన్నారు.


### పారదర్శకంగా మైనింగ్ బ్లాకుల కేటాయింపు

అంతకుముందు "క్రిటికల్ మినరల్ బ్లాక్స్ 7వ దశ వేలం, రెండో విడత ఖనిజాల వెలికితీత లైసెన్స్ రోడ్ షో" పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... "గతంలో సిఫార్సుల మీద ఆధారపడి మైనింగ్ అనుమతులుండేవి. ప్రస్తుతం మైనింగ్ బ్లాకుల కేటాయింపు 100% పారదర్శ కంగా వేలం ద్వారా జరుగుతోంది. రక్షణ, స్పేస్ టెక్నాలజీ, సౌరవిద్యుత్, మొబైల్ తయారీ వంటి రంగాల్లో క్రిటికల్ మినరల్స్ ఆవశ్యకతను గుర్తించి, కేంద్రం రూ.32వేల కోట్లతో నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌ను ప్రారంభించింది. విదేశాల్లోనూ మైనింగ్ బ్లాక్‌లను దక్కించు కొని భారత్‌కు అవసరమైన ఖనిజాలు తరలించేలా వ్యూహాత్మక ఒప్పందాలు చేసుకుంటున్నాం. స్వాతంత్ర్యం వచ్చాక మొదటిసారి వరసగా రెండేళ్లు ఒక బిలియన్ టన్నుల చొప్పున బొగ్గు ఉత్పత్తిని సాధించాం. దేశంలోరానున్న 90 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయి. కోల్ గ్యాసిఫికేషన్ ద్వారా దిగుమతులను తగ్గించేందుకు రూ.8,500 కోట్ల రాయితీలతో 7 ప్రాజెక్టులను మంజూరు చేశాం' అని చెప్పారు. రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..."గనుల కేటాయింపులో తెలంగాణ ప్రభుత్వ పారదర్శకత విధానం కారణంగా ఆదాయం గణనీయంగా పెరిగింది. ఇసుక రంగంలో అక్రమాలను అరికట్టడం ద్వారా ఆదాయాన్ని 33 శాతానికి పైగా పెంచగలిగాం" అని పేర్కొన్నారు.

## 'ఉత్త'రాదే.. కరువు ముప్పు!

(మొదటి పేజీ తరువాయి)

కావొచ్చని వివరించింది. గతేడాది సీజన్‌తో పోలిస్తే తక్కువ వర్షాలు కురుస్తాయని, కానీ ఉత్తర ప్రాంత జిల్లాల్లో మాత్రం వర్షాభావ పరిస్థితులు కనిపిస్తాయని, ఆయా జిల్లాల్లో లోటు వర్షపాతమే నమోదవుతుందని తెలిపింది. మరింత స్పష్టమైన అంచనాలను వచ్చే నెలాఖరులో విడుదల చేయనున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో నైరుతి సీజన్‌కు సంబంధించిన ముందస్తు అంచనాలను హైదరాబాద్ వాతావరణ కేంద్రం మంగళవారం ఉదయం విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఈసారి లోటు వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ ఇప్పటికే ప్రాథమిక అంచనాల్లో స్పష్టం చేసింది.



### ఉత్తరాది జిల్లాలకు కరువు ముప్పు!

రాష్ట్రంలోని ఉత్తర ప్రాంత జిల్లాలు కరువు బారిన పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రుంభీమ్ ఆసిఫాబాద్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నమోదు కావొచ్చని పేర్కొంది. కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో కూడా వర్షాభావ పరిస్థితులు ఉంటాయని, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో సాధారణం కంటే తక్కువ వర్షాలు నమోదు కావొచ్చని వివరించింది. ఈ మేరకు రైతులు పంటల సాగు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచిస్తున్నారు.

### పెరిగిన భగ భగలు..

రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయి. మెజార్టీ జిల్లాల్లో 40 డిగ్రీల కంటే ఎక్కువగా నమోదు కావడం గమనార్హం. కాగా ఇదే తరహాలో ఉష్ణోగ్రతలు మరో మూడురోజుల పాటు నమోదైతే వడగాడ్పుల ప్రభావం ఉండొచ్చని అధికారులు చెబుతున్నారు. మంగళవారం రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే.. ఆదిలాబాద్‌లో 43.3 డిగ్రీ సెల్సియస్ అత్యధిక గరిష్ట ఉష్ణోగ్రత, నల్లగొండలో 23.6 డిగ్రీ సెల్సియస్ అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. భద్రాచలం, హైదరాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్, రామగుండంలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీ సెల్సియస్ అధికంగా నమోదయ్యాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే 2 డిగ్రీలు అధికంగా నమోదయ్యాయి. రానున్న రెండ్రోజులు కూడా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదు కావొచ్చని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు.



## ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి: టీజేఏ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా

**సూర్యాపేట ఏప్రిల్ 14 (ప్రజాతీర్పు)**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టిజేఏ) జిల్లా కమిటీ కార్యాలయంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.టీజేఏ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.?ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ భారతదేశానికి దిశానిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు.64 సబ్జెక్టులలో పాండిత్యం సంపాదించి,విదేశీ విశ్వవిద్యాలయం నుండి ఎకనామిక్స్‌లో పిహెచ్‌డి (పి హెచ్ డి) పొందిన తొలి భారతీయుడు అంబేద్కర్ అని గుర్తు చేశారు.లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో 8 ఏళ్ల కోర్సును కేవలం 2 ఏళ్ల 3 నెలల్లోనే పూర్తి చేసి అద్భుతాన్ని సృష్టించారన్నారు.1927లో మహాద్ సత్యాగ్రహం ద్వారా దళితులకు నీటి హక్కు కోసం,హిందూ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు ఆస్తి మరియు విడాకుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిది. దేశంలో కార్మికులకు ప్రస్తుతం ఉన్న 8 గంటల పని దినాన్ని నిర్ణయించడంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు.భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు ఆయనేనని గుర్తుచేశారు. ?హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద 125 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆయనకు దక్కిన గొప్ప గౌరవమని,ఇది అభినందనీయమన్నారు.?ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ కోశాధికారి కొత్తపల్లి మధుసూదన్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు కొల్లోజు నాగేంద్రాచారి, పెందుర్తి సతీష్, బయ్యారపు రవీంద్ర, రాకేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పం మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 14**

అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని మంచిర్యాల జిల్లాలో అగ్నిమాపక అధికారి మామిడి భగవాన్ రెడ్డి పర్యవేక్షణలో పెల్లంపల్లి అగ్నిమాపక కేంద్రంలో కేంద్ర అధికారి ఆర్ సత్యనారాయణ అనంతరం కేంద్ర సిబ్బంది సంతాప సూచిక కవాతు నిర్వహించడంతో పాటు అగ్నిమాపక విధుల్లో పోరాడి అశువులు బాసిన అమరులకు నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది కేంద్ర అధికారి ఆర్ సత్యనారాయణ ఈ సంవత్సరం ప్రాముఖ్యతని సురక్షిత పాఠశాల సురక్షిత ఆసుపత్రి మరియు అగ్నిమాపక భద్రత అవగాహన కలిగిన సమాజం అగ్నిమాపక నివారణ కోసం కలిసికట్టుగా వివరిస్తూ ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ విధుల్లో అమరులైన సిబ్బంది జ్ఞాపకార్థం రాష్ట్ర ప్రభుత్వం తరఫున నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాలను తేదీ 14,4,2016,నుండి 20,4, 2016,వరకు ఏడు రోజులు పాటు అగ్ని ప్రమాద భద్రత అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది ఈ వారోత్సవాలను పురస్కరించుకొని పోస్టర్ మరియు పాంప్లెట్స్ ను బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు పలు దుకాణా సముదాయాల సమక్షంలో విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రాధికారి ఆర్ సత్యనారాయణ,మరియు సిబ్బంది బి రవికుమార్,పి చంద్రయ్య,కే ప్రభాకర్,ఎస్ నారాయణ,జి ప్రవీణ్ కుమార్ ఇ,రమేష్,కే మహేష్,ఎస్ శ్రావణ్,పి,శ్రీనివాస్ లు పాల్గొన్నారు.




## బిజెపి ఆధ్వర్యంలో బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 14**

బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో పట్టణ అధ్యక్షులు ధార కళ్యాణి ఆధ్వర్యంలో కాంటా చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమురాజుల శ్రీదేవి, 34వ వార్డు కౌన్సిలర్ కొక్కుల రామ్మూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అయిన మన అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకోవడం జరిగిందన్నరూ అనంతరం సామూహికంగా రాజ్యాంగ పీఠిక చదవడం జరిగింది అంబేద్కర్ సమానత్వం లేని స్వేచ్ఛ అసంపూర్ణం అని నమ్మిన మహనీయుడు అలాంటి మహనీయుడు ఒక్క వర్గానికే చెందినవారు కాదు దేశానికే గర్వకారణం. సమాజంలో చిట్టచివరి వ్యక్తికి ఫలాలు అందాలనే అంబేద్కర్ ఆశయం అదేవిధంగా బీజేపీ కూడా అంత్యోదయ అనే సిద్ధాంతం మీద నడుస్తుంది. గతంలో ఉన్న ప్రభుత్వాలు అంబేద్కర్ గారి పేరును రాజకీయ లాభం కోసం వాడుకున్నారు కానీ నరేంద్ర మోడీ అంబేద్కర్ గారి ఆశయాలను నిజం చేస్తున్నారు.ఆయన జ్ఞాపకార్థం పంచ తీర్థాలని అభివృద్ధి చేసి నేటి తరానికి ఆయన ఘనత తెలిసేలా చేశారు. ఆయన రాజ్యాంగం వల్లనే టి అమ్మే వ్యక్తి ప్రధాని అయ్యారు అలాగే సాధారణ గిరిజన మహిళ రాష్ట్రపతి కాగలిగారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్,సీనియర్ నాయకులు మద్దర్ల శ్రీనివాస్, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాస కమల, ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి నల్లుల సంగీత,లీగల్ సెల్ కన్వీనర్ గోలి శ్రీనివాస్,ఎర్రోజు శ్రీనివాస్,నిట్ట అరుణ సుందరి సుక్క మల్లేష్,బాగ్ మోహన్, పుల్లూరి రాము బాబు కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.

# జాబితాపూర్ లో మిన్నంటిన 'జై భీమ్' నినాదాలు

- ఘనంగా 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు
- అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యం

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 14**



జగిత్యాల జిల్లా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మండలంలోని జాబితాపూర్ గ్రామంలో మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నక్క సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని దళిత వాడలు నీలిమయమయ్యాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సర్పంచ్ పోన్ శెట్టి మహేష్ హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన అందించిన రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలని కోరారు. అనంతరం అంబేద్కర్ అభిమానుల మధ్య కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. నీలి డ్రెస్సులతో సందడి.. హోరెత్తిన నినాదాలు ?అంబేద్కర్ అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో నీలి రంగు దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ర్యాలీలో యువత "జై భీమ్.. జోహార్ అంబేద్కర్" అంటూ చేసిన నినాదాలతో గ్రామం మార్మోగిపోయింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా ?ధర్మారం సర్పంచ్ పరమల సుమలత మల్లేష్ మాజీ సర్పంచులు నీలం లక్ష్మీ నరసయ్య, అంకం మమత సతీష్ ?ఉప సర్పంచు మారిశెట్టి లక్ష్మణ్, ధర్మారం ఉప సర్పంచ్ దీకొండ ప్రేమనాథ్ కార్యదర్శిలు తిరుపతి, రంజిత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోఅంబేద్కర్ సంఘ ప్రధాన కార్యదర్శి ఈదుల గంగారం, ఉపాధ్యక్షులు నక్క వినోద్, సహాయ కార్యదర్శి నీలం చంద్రశేఖర్, కోశాధికారి దొనకొండ అశోక్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొమ్మన వంశీ, రైటర్ మురళి, అంబేద్కర్ సంఘ నాయకులు నాలువల రాజయ్య, ఈదుల రాములు, నీలం రవి, నక్క లక్ష్మణ్, కొత్తూరి తిరుపతి, వార్డు సభ్యులు బత్తిని ప్రశాంత్, కందుల లాస్య శేఖర్ గౌడ్,గర్వందుల కళ్యాణి జలంధర్ గౌడ్,ముత్తునూరి రాయమల్లు, సట్ట నరసయ్య, మారిశెట్టి రాజేంద్రప్రసాద్, జోగం రవీందర్, మోటూరి సతీష్, శెట్టి రవి, ధర్మారం వార్డ్ నెంబర్ కోరేపు రాజ్ కుమార్, అంబేద్కర్ యూత్ సభ్యులు నక్క అజయ్, నలవాల కళ్యాణ్, ప్రవీణ్, జలంధర్, నీలం అజయ్, నీలం వినోద్, బంటు శ్రీధర్, అభి, నక్క విజయ్, నక్క నాగరాజ్,తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ రాజ్యాంగమే దేశానికి రక్షక కవచం

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 14**

జగిత్యాల జిల్లా భారత రాజ్యాంగ నిర్మాత, 'విశ్వ మేధావి' డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.గొల్లపెల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఆరెల్లి రవీందర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చిర్ర చంద్రయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ కాశ అంజలి గంగాధర్,రంగదామునిపల్లి గ్రామ సర్పంచ్ జెల్ల అఖిల అనిల్ కుమార్ పాల్గొని బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచులు మాట్లాడుతూ.భారత రాజ్యాంగం నేడు దేశంలోని ప్రతి పౌరుడికి రక్షక కవచంలా నిలుస్తోందని కొనియాడారు. "అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదు; స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే పునాదులపై ఆధునిక భారతదేశాన్ని నిర్మించిన మహనీయుడు" అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, అందుకే ప్రపంచం ఆయనను మేధావుల జాబితాలో అగ్రస్థానంలో నిలిపిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల ఉపసర్పంచులు,వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి,వివో ఏ, అంగన్వాడీ టీచర్స్,ఏఎన్ఎం, ఆశలు,అంగన్వాడి ఆయాలు, ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ లైన్మెన్లు, ఆలయ కమిటీ చైర్మన్,లు అభిమన్య యూత్ అధ్యక్షులు, కులా సంఘాల అధ్యక్షులు,రెండు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కనివిని ఎరుగని రీతిలో విజయవంతం చేశారు.



## జమ్మికుంట సత్యసాయి మందిరంలో వైభవంగా హనుమత్ సువర్చల కళ్యాణం

**జమ్మికుంట ఏప్రిల్ 14 (ప్రజాతీర్పు)**

స్థానిక జమ్మికుంట పట్టణంలోని శ్రీ సత్యసాయి మందిరంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి మహోత్సవాలను పురస్కరించుకుని శ్రీ సనాతన భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో చేపట్టిన 395వ దేవతామూర్తుల మూడు రోజుల కార్యక్రమాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు వేడుకల్లో భాగంగా మూడవ రోజున హనుమత్ సువర్చల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ తెలియజేశారు. ఈ పుణ్య కార్యక్రమాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారి కళ్యాణాన్ని తిలకించి దేవతామూర్తులను దర్శించుకున్నారు. కళ్యాణానంతరం వేద బ్రాహ్మణోత్తముల చేత భక్తులకు వేదాశీర్వచనం గావించి, తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ మూడు రోజుల పాటు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చక్కటి వసతి సౌకర్యాలు కల్పించడంతో పాటు, ప్రతిరోజూ మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేసినట్లు కన్వీనర్ వివరించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ, లోక కళ్యాణార్థం నిర్వహించిన ఈ మూడు రోజుల మహోత్సవాల ప్రతిఫలం ప్రతి ఒక్కరికీ దక్కాలని, ఆ భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల వివిధ జిల్లాల అధ్యక్షులు, సమితి యువ సమన్వయకర్త సాయి మాధురి, సాయి సత్య, శ్రీ సాయి నిత్య శ్రీ, సాయి సేవాదళ్ సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యావత్తు ప్రపంచం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్

- రాష్ట్ర రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్

**సూర్యాపేట ఏప్రిల్ 14 (ప్రజాతీర్పు)**



యావత్తు ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు.మంగళ వారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రైతు బజార్ దగ్గర అంబేద్కర్ విగ్రహానికి ఆయన జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఈ దేశంలో కొనసాగుతున్న అస్పృశ్యత,అంటరానితనానికి వ్యతిరేకంగా ఆనాడే పోరాటం నడిపిన ఉద్యమ సూర్యుడు అని గుర్తు చేశారు.అంటరాని వారు పాఠశాల లోకి ప్రవేశం లేని నాడే తరగతి గది బయట కూర్చుని విద్య నేర్చుకొని ప్రపంచ దేశాలలో ఉన్నత చదువులు చదివి ప్రపంచంలోనే అతి పెద్ద చదువులు చదివిన అంబేద్కర్ ప్రపంచంలో ఓ గొప్ప మహనీయుడు గా మారారని చెప్పారు. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని పేర్కొన్నారు. అంబేద్కర్ జీవితాన్ని ఈ తరం యువత స్ఫూర్తిగా తీసుకొని నిరక్షరాస్యత లేని దేశంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సూర్యపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు జలగం సత్యం గౌడ్,జిల్లా గౌరవ అధ్యక్షుడు,దేవత్ కిషన్నాయక్,జిల్లా గౌరవ సలహాదారుడు,మాదిరెడ్డి గోపాల్ రెడ్డి,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర కోశాధికారి పాల సైదులు,రాష్ట్ర కార్యదర్శి అమరవాది శ్రావణ్,రాష్ట్ర కార్యదర్శి పర్వతం వెంకటేశ్వర్లు,దస్తగిరి, గోపాల్ రెడ్డి, చక్రు నాయక్,రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఖమ్మం పాటి అంజయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి వెంకన్న,బానోతు జానీ నాయకు,అయితే గాని మల్లయ్య గౌడ్,ఆకుల మారయ్య గౌడ్, పట్టేటి కిరణ్,సరగండ్ల కోటేష్,పెగిపురం నర్సయ్య పాల్గొన్నారు.

## జమ్మికుంటలో అంబేద్కర్ జయంతి వేడుకలు

### రక్తదానం చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్

**జమ్మికుంట ఏప్రిల్ 14 (ప్రజాతీర్పు)**



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అబాది జమ్మికుంటలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హుజరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హాజరై స్వయంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పాల్గొని రక్తదాతలను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాల బాటలో యువత పయనించాలని పిలుపునిచ్చారు. సమాజ సేవలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందిస్తూ పట్టణ ప్రజలకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు మైస శిరీష రవి, కోలుగురి సురంజన్, కోలుగురి సురేష్, చింతల శ్రీనివాస్, అజయ్ రావు, భోగం వెంకటేష్, జక్కె రవీందర్, నాయకులు శివ, శ్రీకాంత్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల ను ఆకస్మికంగా తనిఖీ

**సిద్దిపేట, ఏప్రిల్ 14 (ప్రజాతీర్పు)**

సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి-ఎల్లుపల్లి గ్రామ శివారులో గల కస్తూర్బా గాంధీ బాలికల జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వంట గదిలో ఆహారపార్థాలను పరిశీలిస్తూ అన్నం, పెరుగు, గుడ్డు, పప్పు, పప్పు చారు మాత్రమే వండినట్లు గమనించగా చేసిన పప్పు కూర పలుచగా, సాంబార్ ఇలా ఉంటుందా అని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజు మెనూ ప్రకారం వండట్లేదా ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అడగ్గా కూరగాయల ఏజెన్సీ వారు ఇందాకే కూరగాయలు అందించారని రోజు మేము పాటిస్తున్నామని వంట సిబ్బంది కలెక్టర్కు తెలిపారు. కూరగాయలు వచ్చాయి కదా పిల్లలకు ఒక గంట సేపు ఆలస్యంగా భోజనం పెట్టాలని ఇంకొ కూర చేసే వరకు విద్యాలయంలోనే ఉంటానని చేసిన కూర రుచికరంగా చేసి పెట్టాలని సిబ్బంది పైన ఆదేశించారు. త్వరగా అయ్యే బీరకాయ కూర వండాలని ఆదేశించారు. ఒక గంట పాటు కూర వండే వరకు విద్యాలయంలో ఉండి కూర వండాక విద్యార్థులకు పెట్టించారు. రోజు మెనూ తప్పనిసరిగా పాటించాలని చేసిన వంటలు నాణ్యతగా, రుచికరంగా వండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని వంట సిబ్బందిని ఉపాధ్యాయులను హెచ్చరించారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

- ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు
- నివాళులర్పించిన కలెక్టర్ ప్రతి మాసింగ్, ఎస్పీ డివి శ్రీనివాసరావు

**మెదక్,ఏప్రిల్ 14 (ప్రజా తీర్పు ):**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నా రు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా కేంద్రంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాందాస్ చౌరస్తాలో నిర్వహించగా, కలెక్టర్ ప్రతిమా సింగ్ , ఎస్పీడీ.వి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, షెడ్యూల్ కులముల మార్గదర్శకులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రపంచంలో చిన్న చిన్న దేశాలు సాధించని స్వేచ్ఛ భారతదేశం సాధించిందంటే అది డాక్టర్ అంబేద్కర్ కృషి అన్నారు. అన్నిదేశాలనుండి స్వీకరించిన అంశాలతో రాజ్యాంగం రూపొందించడం జరిగిందని, మేధావుల ఆలోచనల వలననే మనం ఈ రోజు ప్రజాస్వామ్యంతో స్వేచ్ఛ, స్వతంత్ర్యాన్ని అనుభవిస్తూ ఆనందంగా జీవిస్తున్నామన్నారు. ఉన్నత భావాలతో రచించిన రచనలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొని, జీవితాలను ప్రభావితం చేశాయన్నారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగం స్వేచ్ఛను,సమానత్వాన్ని ప్రసాదించిందని, సమాజంలో ప్రజలందరూ ఆనందంగా జీవించేందుకు రాజ్యాంగం దోహదపడిందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి,ఎస్సీ కార్పొరేషన్ అధికారి డిఆర్డిఓ శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఎఫ్ ఓ జో.జి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, అంబేద్కర్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు ఆకుల పెంటయ్య, కమిటీ చైర్మన్ దుబాషి సంజీవ్ , వైస్ చైర్మన్ గరుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, కార్యదర్శి నాగరాజు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ ఒక దర్శనిక నాయకుడు, సాంఘిక సంస్కర్త

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 14**

భారతమాత ముద్దుబిడ్డ , భారతరత్న , రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక దార్శనిక నాయకుడు, సాంఘిక సంస్కర్త అని ఆర్ఎస్ఎస్ జిల్లా సహసంఘ చాలకులు ఎలగందుల సత్యనారాయణ కొనియాడారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ బాధ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎలగందుల సత్యనారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి తీవ్రమైన కుల వివక్షను ఎదుర్కొన్నప్పటికీ, తన అద్భుతమైన విద్యా విజయాల ద్వారా ఆ సవాళ్లను అధిగమించి రాజ్యాంగ రూపకర్త అయ్యారని తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అత్యంత ప్రసిద్ధ నినాదం " చదువుకోండి, పోరాడండి, సంఘటితం అవ్వండి ." ఈ శక్తివంతమైన మూడు పదాల సందేశం సామాజిక సంస్కరణలకు స్ఫూర్తినిస్తుందన్నారు. మన దేశ అత్యున్నత చట్టమైన రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన పోషించిన అసాధారణ పాత్ర కారణంగా డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ ను భారత రాజ్యాంగ పితామహుడయారన్నారు. "స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వాన్ని బోధించే మతం పట్ల హిందూ శబ్దానికి . హిందుత్వానికి విస్తృతమైన సమగ్రమైన నిర్వచనం ఆ రోజుల్లోనే అంబేద్కర్ ఇచ్చారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. చివరగా అంబేద్కర్ బౌద్ధ మతాన్ని స్వీకరించారని తెలిపారు. ఈకార్యక్రమంలో విభాగ్ ప్రచారక్ భానుచందర్ , విభాగ్ ప్రచార ప్రముక్ శంకరయ్య , మండల కార్యవాహ కామారపు ప్రసాద్ స్వయంసేవక బంధువులు పాల్గొన్నారు. మాధవ సేవా సమితి కరీంనగర్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కరీంనగర్లోని కేశవ నిలయం లో సమితి ప్రధాన కార్యదర్శి కామరపు ప్రసాద్, సభ్యులు ఎల్లశీకి జలపతి రావు సంఘ ప్రముఖుల సమక్షంలో కార్యక్రమం జరిగింది.

## డిసిసి కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

### రాజ్యాంగ నిర్మాతకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 14**



భారతరత్న, రాజ్యాంగ పితామహులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యఅశ్రీశ్రీష కార్యాలయంతో పాటు నగరంలోని కోర్ట్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షులు కొర్వి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ సత్తు మల్లేశం, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, రాష్ట్ర ఆర్టిఏ సభ్యులు నవీన్, జిల్లా ఆర్టిఏ సభ్యులు పడాల రాహుల్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ లతో పాటు పలువురు ముఖ్యనేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. అనంతరం నగరంలోని కోర్ట్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు, దళిత సంఘాల నాయకులతో కలిసి పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం మేడిపల్లి సత్యం జయంతి కార్యక్రమానికి హాజరైన ప్రజలతో కలిసి సహఫంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ అంబేద్కర్ దేశంలో కుల వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా మరి ముఖ్యంగా మహిళలు, కార్మికుల కోసం అనేక రకాలుగా పోరాడినటువంటి గొప్ప మహనీయులు అన్నారు.దేశ అభ్యున్నతి కోసం పోరాడాలని, అంబేద్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సామాజిక న్యాయం, సమానత్వం దిశగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమాలలో నాయకులు నాయకులు ఎండి తాజ్, మల్లికార్జున రాజేందర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి మడుపుమోహన్ ముత్యం శంకర్ గౌడ్ వరాల నర్సింగం ఆకుల నరసయ్య పర్వత మల్లేశం ఆకారపు భాస్కర్ రెడ్డి,వెన్న రాజమల్లయ్య గడ్డం విలాస్ రెడ్డి విక్రమ్ సికిందర్ పడాల అజయ్ గౌడ్ అన్నమనేని నరసింహారావు బొబ్బిలి విక్టర్ భాకరాప్ శివయ్య కల్వల రామచందర్ దిండిగాల మధు అహమ్మద్ అలీ కామ్ రెడ్డి రామ్ రెడ్డి బత్తిని చంద్రయ్య గౌడ్ వీర దేవేందర్ సరిల్లరతన్ రాజు ముక్క భాస్కర్ కరీం నాగుల సతీష్ ఊకంటి రవీందర్ రెడ్డి కోడూరు రవీందర్ గౌడ్ జీడి రమేష్ అమీర్ తోట అంజయ్య, వసీం నూనె గోపాల్ రెడ్డి అస్తపురం తిరుమల చింతల్ కిషన్ జొన్నల రమేష్ కాంపల్లి కీర్తి కుమార్ నవీన్ యాదవ్ పిట్టల రవి ఇమ్రాన్ కిషన్ రెడ్డి సుధాకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జక్కుల వీరయ్య ఘన సన్మానం

**సూర్యాపేట ఏప్రిల్ 14 (ప్రజాతీర్పు)**

బార్ అసోసియేషన్ హుజూర్ నగర్ వైస్ ప్రెసిడెంట్ గా నూతనంగా ఎన్నికైనటువంటి జక్కుల వీరయ్య యాదవ్ ను చింతలపాలెం మరియు మేళ్లచెరువు మండలాల యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతో ఉన్నదని నియోజకవర్గ యాదవులకు ఏ సమస్య ఉన్న అందరం ఏకాభిప్రాయంతో సంఘటితంగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాటం చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో చింతలపాలెం యాదవ సంఘం మొర్రి మేకల ఆంజనేయులు పెరుగు సుబ్బారావు,ఫ్రాన్సిస్ నర్సింహారావు,ఎర్ర గొల్ల నరసింహారావు కొండలు, శ్రీను మేళ్లచెరువు యాదవ్ సంఘ నాయకులు జనగా సైదులు,బుర్ర శంకర్,జనగా వెంకటేశ్వర్లు బసవయ్య , బుర్ర సాంబయ్య సుంకర బోయిన శివ, తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకాలు

### సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్‌లి

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 14:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకాలని వేములవాడ సీనియర్ సివిల్ జడ్జ్ అజయ్ కుమార్ జాదవ్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో కోర్టులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్, జూనియర్ సివిల్ జడ్జి కె.జ్యోతిర్మయి, డి.ఎస్.పి శ్రీనివాసులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించడం, న్యాయం అందరికీ చేరేలా కృషి చేసిన మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు. న్యాయ వ్యవస్థలో పారదర్శకత, నిష్పక్షపాత భావం ఎంతో ముఖ్యమని, ప్రతి పౌరుడు చట్టాలను గౌరవించాల్సిన బాధ్యత ఉందని సూచించారు. జడ్జి కె. జ్యోతిర్మయి మాట్లాడుతూ అంబేద్కర్ గారి సిద్ధాంతాలను యువత ఆచరణలో పెట్టాలని, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం డిఎస్పి శ్రీనివాసులు మాట్లాడుతూ సామాజిక సమానత్వం, సోదరభావం పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పిట్టల మనోహర్, ఉపాధ్యక్షులు గొంటి శంకర్, ప్రధాన కార్యదర్శి పుప్పాల భాను కృష్ణ, జాయింట్ సెక్రెటరీ కనికరపు శ్రీనివాస్, కోశాధికారి జెట్టి శేఖర్, క్రీడల కార్యదర్శి వంగల కర్ణ, మహిళా ప్రతినిధి తమిరి అన్నపూర్ణ, సీనియర్ ఈసీ సభ్యులు నామాల రాజశేఖర్ రెడ్డి, మారుమొకం అనిల్ కుమార్, జూనియర్ ఈసీ సభ్యులు ఉల్లందుల అనిల్, వడ్లకొండ శ్రీకాంత్, సబ్ కోర్ట్ ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్, ఏపీపీ అవధూత రజనీకాంత్, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమలగౌడ్, పొత్తూరు అనిల్ కుమార్, విద్యాసాగర్ రావు, గుడిసె సదానందం, పెంట రాజు, పర్లపెల్లి అంజయ్య, నక్క దివాకర్, మాదాసుదేవయ్య, గడ్డం సత్యనారాయణ రెడ్డి, కటకం జనార్ధన్, రేగుల రాజకుమార్ న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వేములవాడలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 14:**

?రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను వేములవాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ బాబా సాహెబ్ చూపిన మార్గంలో పయనించడం ద్వారానే సామాజిక సమానత్వం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వేములవాడ పట్టణ కౌన్సిలర్లు, అంబేద్కర్ సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు, పట్టణ ప్రజలు మరియు వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై భీమ్ నినాదాలతో నివాళులు అర్పించారు.



## అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నివాళు లర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకుడు అర్జున్ మాదిగ

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం) ఏప్రిల్ 14**

మహేశ్వర నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా నాగిరెడ్డి పల్లి గ్రామంలో రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ కార్యదర్శి అర్జున్ మాదిగ ఆధ్వర్యంలో తన సొంత గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గ్రామ ప్రజలతో కలిసి జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాత్రావతి భామని. ఉప సర్పంచ్ నడుక్కూడా జగన్. వార్డ్ మెంబర్ నడి కూడా రాణమ్మ. వార్డ్ నెంబర్ నరేష్. నందిపల్లి నరసింహ.వెంకటయ్య. కొందరు శ్రీనివాస్. నడికుడ యాదయ్య. పాల్గొన్నారు.

# అంబేడ్కర్ స్ఫూర్తితోనే సమసమాజం

- రాజ్యాంగ విలువల పరిరక్షణకు కదలాలి
- ఇందిరమ్మ కాలనీలో ఘనంగా 135వ జయంతి వేడుకలు
- ప్రజాసంఘాల నేతల పిలుపు

**జ్యోతినగర్, ఏప్రిల్ 14 (ప్రజా తీర్పు):**



భారత రాజ్యాంగ నిర్మాత, దళిత హక్కుల పోరాట యోధుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే సమాజంలో సమానత్వం సాధ్యమని వారు స్పష్టం చేశారు. మంగళవారం ఎన్టీపీసీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన నిర్మాణ స్థలంలో సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మార్షల్ దుర్గం నగేశ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ?హక్కుల పరిరక్షణే బాధ్యత: ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కట్ల విశ్వనాథం మాట్లాడుతూ, అణగారిన వర్గాల సాధికారత కోసం అంబేద్కర్ తన జీవితాన్ని ధారపోశారని కొనియాడారు. రాజ్యాంగం ద్వారానే మహిళలకు, శూద్రులకు, పీడిత వర్గాలకు సమాన హక్కులు లభించాయని, వాటిని కాపాడటం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని, యువత అంబేద్కర్ బాటలో నడవాలని సూచించారు. ?విభజన రాజకీయాలపై పోరాడాలి: ?మరో ముఖ్య అతిథి ఏలేశ్వరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కుల, రాజకీయ ఆధిపత్యాల వల్ల సమాజంలో విభజనలు పెరిగి బడుగు బలహీన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూ, పాత అణచివేతలు నేడు కొత్త రూపాల్లో (ఫాసిస్టు ధోరణులు) కొనసాగుతున్నాయని, వీటిని ఐక్యంగా ఎదుర్కోవాలన్నారు ?ఆదర్శప్రాయం..బాబాసాహెబ్ జీవితం:?వక్తలు అంబేడ్కర్ జీవిత విశేషాలను స్మరిస్తూ.. 1891లో జన్మించిన ఆయన ఆర్థికవేత్తగా, న్యాయవేత్తగా ఎదిగి, దేశానికి దిశా నిర్దేశం చేశారని తెలిపారు. 1956లో ఆయన స్వీకరించిన బౌద్ధం మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. "జీవితం సుదీర్ఘంగా ఉండటం కంటే గొప్పగా ఉండాలి" అన్న ఆయన సూక్తులు నేటి తరానికి దిక్సూచి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యూ ఇండియా పార్టీ నాయకులు, జర్నలిస్టు శంకర్, ప్రజాసంఘాల నాయకులు పుట్ట రాజన్న, కుమార్, సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, శాంతికుమార్, లవన్‌కుమార్, గన్న మహేష్, రామటింకి విశ్వనాథ్, చందనగిరి తిరుపతి, దూట రాజు, దూట సుజాత, జాడి రమేష్, స్థానికులు మోహన్, గురవయ్య బానయ్య, లక్ష్మయ్య, కుమార్, దేవదానం, కాంగ్రెస్ మహిళా నేతలు నాయకపు రాణి, నర్మద, బండి లక్ష్మి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలి: జిల్లా కలెక్టర్ అంకిత్

## సమానత్వానికి పునాది భారత రాజ్యాంగం: ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 14,(ప్రజా తీర్పు)**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ ప్రధాన కూడలిలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రజలు స్వయంగా పరిపాలించుకునే విధంగా రాజ్యాంగం అవసరమైందని, దేశ వ్యాప్తంగా అనేక మంది మేధావులలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాత్రమే ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించగల వ్యక్తిగా గుర్తించబడినట్లు తెలిపారు. భారత రాజ్యాంగం రూపకల్పనలో ఆయన చేసిన కృషి అపూర్వమని, విద్య, ఆర్థిక, నీటిపారుదల తదితర రంగాలలో ఆయన చూపిన దూరదృష్టి దేశాభివృద్ధికి పునాది అయిందన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభించాయని, “ఒక వ్యక్తి -- ఒక ఓటు” అనే సూత్రాన్ని స్థిరపరిచిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని అన్నారు . కుల, మత భేదాలకు అతీతంగా సమానత్వ భావనను నెలకొల్పిన ఆయన ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ....విభిన్న కులాలు, మతాలు, భాషలు, సంస్కృతులు కలిగిన దేశం అయినప్పటికీ భారతదేశం ఐక్యంగా నిలబడటానికి ప్రధాన కారణం రాజ్యాంగమని అన్నారు. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే భారత రాజ్యాంగం చాలా తక్కువ సవరణలతోనే సమర్థవంతంగా కొనసాగుతుండటం అంబేద్కర్ దూరదృష్టికి నిదర్శనమన్నారు. సమాజంలో మానవతా విలువలకు ప్రాధాన్యం ఇస్తూ, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సమానంగా జీవించేలా కృషి చేయాలని, అంబేద్కర్ స్ఫూర్తిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్-అలైవ్” కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రహదారుల భద్రతపై ప్రత్యేకంగా ప్రతిజ్ఞ చేయించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా అనుసరించడం, మద్యపానం చేసి వాహనం నడపకపోవడం, వేగ నియంత్రణ పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజల ప్రాణ రక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు సామూహికంగా కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ జడ్పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు డాక్టర్ మద్దెల శివకుమార్, సబ్బారపు మధుసూదన్ రావు, పీక కృష్ణ, కుసపాటి శ్రీనివాస్, కోలపూరి ధర్మరాజు, సలింగటి శ్రీనివాస్, కమిటీ కో-కన్వీనర్లు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలి

- మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్.

**జమ్మికుంట ఏప్రిల్ 14 (ప్రజాతీర్పు)**



జమ్మికుంట పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని, ఆయన ప్రపంచ మేధావి, న్యాయశాస్త్ర కోవిదుడు భారత రాజ్యాంగ రూపశిల్పి అని కొనియాడారు. భారతదేశపు మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ దార్శనికుడిగా ఆయన దేశానికి చేసిన సేవలు అనన్యసామాన్యమని పేర్కొన్నారు. సమాజంలో పేరుకుపోయిన అంటరానితనం, అసమానతల నిర్మూలన కోసం అంబేద్కర్ ఎగరేసిన తిరుగుబాటు జెండా నేటికీ కోట్లాది మందికి స్ఫూర్తిదాయకమని అన్నారు.’బోధించు, సమీకరించు, పోరాడు’ అనే నినాదంతో జన ప్రభంజనాన్ని జాగృతం చేసిన సామాజిక విప్లవకారుడు అంబేద్కర్ అని, అనగారిన వర్గాల ఆశాజ్యోతిగా ఆయన వెలుగొందారని గుర్తుచేశారు. యువత అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, మున్సిపల్ కమిషనర్ ఆయాజ్, స్థానిక కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్ కి నివాళులు అర్పించారు.

# కుల నిర్మూలన సమానత్వం...అంబేద్కర్ ఆశయం

**(వై యాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం) ఏప్రిల్.14**



మహేశ్వరం నియోజకవర్గం పరిధి బాలాపూర్ మండలం శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధి జల్ పల్లి సర్కిల్17. జల్ పల్లి గ్రామం అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత పీడిత ప్రజల అభివృద్ధి కోసం జీవితాన్ని దార పోసిన మహానీయుడు డాక్టర్ బీహార్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి మరియు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ గ్రహాలకు పూలమాలలు వేసి ఇవాళ అర్పించారు ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ ముఖ్య అతిథులుగా పాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ సీఐ లక్ష్మీనారాయణ రెడ్డి మరియు జల్ పల్లి డివిజన్65 అధికారులు శానిటేషన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబా. కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జాంగిర్ మాజీ కౌన్సిలర్లు బుడుమాల యాదగిరి. కే లక్ష్మీనారాయణ. షేక్ అఫ్జల్. బిజెపి నాయకులు గొరిగే. మల్లేష్. డి బాలరాజ్ గౌడ్.గౌర మురళి.మామిడిపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ. కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఆదిలా జంగయ్య.నవీన్ గౌడ్. ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వై దేవేందర్. ఇన్చార్జి వై శివకుమార్. సీనియర్ నాయకులు గద్దల రవీందర్. వై రామారావు. వై యాదగిరి. వై నరసింహ. మాజీ మండల అధ్యక్షులు జి ఆర్ దానయ్య. గ్రామ పెద్దలు వై సురేష్. వై సుదర్శన్. వై మహేందర్. మరియు యువకులు జి సురేందర్. వై జ్ఞానేశ్వర్. వై జీవన్. మంద నర్సింగ్ రావు. జె రాజు.మంద నరేందర్. వై శ్రీనాథ్ డీజే. వై సాయి కిరణ్. మంద ప్రశాంత్.వై వెంకటేష్. వై కార్తీక్. వై రోహిత్. మరియు జిహెచ్ఎంసి సిబ్బంది సూపర్వైజర్ బి కుమార్. నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# మహిళ ఆత్మహత్యాయత్నం

- సమయస్ఫూర్తితో స్పందించిన ఎస్సై

**రామడుగు, ఏప్రిల్ 14 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండలంలోని వెదిర గ్రామంలో మంగళవారం ఓ మహిళ తన ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పు అంటించుకున్న ఘటన కలకలం రేపింది. సమాచారం అందుకున్న వెంటనే రామడుగు ఎస్సై కోదాటి రాజు సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే మంటల్లో చిక్కుకున్న మహిళను గమనించిన స్థానికులు సమయానికి స్పందించి మంటలను ఆర్పి ఆమెను రక్షించారు. తీవ్రంగా గాయపడిన ఆమెను ఎస్సై రాజు తక్షణమే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ఆమె వివరాలు సేకరించగా, తన పేరు కాసినగొట్టు భారతి, భర్త పేరు రాజయ్య అని తెలిపింది. అనంతరం బంధువులకు సమాచారం అందించగా, వారు వచ్చి మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు నమోదు కాకపోయినా, పోలీసులు స్వప్రేరణతో ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించారు. కాగా, గాయపడిన మహిళను స్వయంగా స్ట్రెచర్‌పై ఆసుపత్రిలోకి తీసుకెళ్లిన ఎస్సై కోదాటి రాజు సేవాభావం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.

# బైంసాలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్

**బైంసా, ఏప్రిల్ 14 (ప్రజా తీర్పు)**



డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బైంసా పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ గారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంబేద్కర్ చేసిన గొప్ప సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు సామాజిక న్యాయానికి పునాది అని పేర్కొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, అలాగే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గార్లతో చర్చలు జరిపినట్లు వెల్లడించిన ఎమ్మెల్యే, బైంసా పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ.50 లక్షల నిధులను త్వరలోనే ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించనున్నట్లు స్పష్టం చేశారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా చలివేంద్రం ప్రారంభం

**రామడుగు, ఏప్రిల్ 14 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రామడుగు మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ దళిత మోర్చా మండల అధ్యక్షుడు సంటి జితేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాహార్తుల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్, మండల శాఖ అధ్యక్షుడు మోడీ రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ పేదలు, పీడితులు, అనగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, ఉపసర్పంచ్‌లు కుమ్మరి అనిల్, సందపలుకుల మహేందర్, యువమోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎడవెల్లి రామ్,



మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్, బీజేపీ నాయకులు మాదం శివ, రామకృష్ణ, కలిగేటి ఎల్లన్న, పురేళ్ల శేఖర్, రాజేందర్, మురళి, శ్రీధర్, అనిల్, చంద్రమోహన్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.





# కొత్తపేటలో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

- అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి

**(ఎలుక భగవాన్, ప్రజాతీర్పు ఎండపల్లి) ఏప్రిల్ 14**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో డా. బి. ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా సర్పంచ్ మహేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఏర్పాటుచేసిన నూతన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి, అధికారులు ప్రజాప్రతినిధులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సర్పంచ్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ప్రజలందరి అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగాన్ని రచించిన డా. బి ఆర్ అంబేడ్కర్ నూతన విగ్రహాన్ని మా గ్రామంలో నా చేతుల మీదుగా ఆవిష్కరించడం అత్యంత సంతోషదాయకమని అన్నారు. మా గ్రామంలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు ఎన్ని ఒడిదుడుకులు ఏర్పడిన అకుంఠిత దీక్షతో విగ్రహ ఏర్పాటుకు స్వయంగా కృషి చేశానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, ఎంపీడీవో కృపాకర్, ధర్మపురి సిఐ అలపాటి రాం నర్సింహారెడ్డి, వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్, నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, సంగ రమేష్ యాదవ్, గొల్లపెల్లి మల్లేష్ గౌడ్, బెద్దల ప్రవీణ్, వెల్గటూర్ మండల అంబెడ్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు మామిడిపల్లి ప్రసాద్, నాయకులు రామడుగు రాజేష్, న్యాతరి మల్లేశం,కోడి గంగయ్య, బొమ్మరవేణి రాజేశం, పడిదం మొగిలి, నక్క యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చందోలి గ్రామంలో అరైవు అలైవ్ కార్యక్రమం నిర్వహణ

## గొల్లపెల్లి ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 14**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం చెందోలి గ్రామంలో అరైవు అలైవ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన ఎం కృష్ణ సాగర్ రెడ్డి, ఎస్సై హాజరై అయిన పలు అధికారులు అరైవు అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం లో భాగంగా అంబేద్కర్ జయంతి సందర్భం గా ఈ రోజు చెందోలి గ్రామంలో నిర్వహించిన అవగాహన ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పిస్తూ తగిన సూచనలు తెలియజేశారు. రోడ్డుపైన ప్రయాణించే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచిస్తూ, మద్యం సేవించి వాహనం నడుపరాదని, సీట్ బెల్ట్ తప్పకుండ ధరించాలని, అతివేగం నివారించడం మరియు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని, ఈ నిర్ణయాన్ని ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటాము అని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పట్ల అవగాహన ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. గ్రామస్తులు, అధికారులు అందరూ కలిసి రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు, అదేవిధంగా ఒక రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఈ కమిటీలో సర్పంచ్‌తో పాటు వివిధ విభాగాల ఉద్యోగులు, మహిళలు కూడా సభ్యులుగా ఉండేలా ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమం అనంతరం చెందోలి గ్రామా శివారులో జీబ్రా క్రాసింగ్ కు మరమ్మతు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామా పంచాయతి కార్యదర్శి, సర్పంచ్, ఉప సర్పంచ్, ఆశావర్కర్లు, కారోబార్ పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, ఏప్రిల్ 14( ప్రజా తీర్పు)**

అశ్వారావుపేట : భారత రాజ్యాంగ నిర్మాత దాదాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని పోలీస్ స్టేషన్ రింగ్ సెంటర్, పెట్టామాలపల్లి, దొంతుకుంటలో మరియు మండల పరిధిలోని వినాయకపురం, నారాయణపురం, నారవారిగూడెం, అసుపాక, మామిళ్ళవారి గూడెం, తిరుమలకుంట, కొత్తూరు, గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘ నాయకులు, గ్రామస్తులు పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. దేశంలో అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనిదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించాడని అన్నారు. ఈ వేడుకల్లో సీఐ నాగరాజు రెడ్డి, ఎస్సైలు యయాతీ రాజు, అఖిల మరియు బీఆర్ఎస్ నాయుకులు కొల్లి రవికిరణ్, జక్కుల రాంబాబు,కాసాని పద్మ, భూక్యా ఉదయ జ్యోతి, కాసాని చంద్రమోహన్, మోటూరి మెహన్,జూపల్లి రమణారావు, జుజ్జురి శ్రీరామ్ మూర్తి, మోహన్ రెడ్డి, డాక్టర్ ప్రసాదు, సత్యవరపు సంపూర్ణ, జోస్నాబాయి, ప్రజా ప్రతినిధులు, అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్135వ జయంతి వేడుకలు




## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఏజెండాగా బిఎస్ఎఫ్ ఏర్పాటు.

- బోడుప్పల్ సర్కిల్ సెటిలర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి.
- భారీ ర్యాలీ నిర్వహించిన బిఎస్ఎఫ్ సభ్యులు.

**బోడుప్పల్, ఏప్రిల్ 14 ( ప్రజాతీర్పు):**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో భారత రాజ్యాంగ నిర్మాత, దళిత,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోడుప్పల్ సర్కిల్ సెటిలర్స్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో లక్ష్మీ నగర్ ఉడా కాలనీ పార్క్ నుండి బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన నివాళులర్పించారు. అనంతరం పరి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బోడుప్పల్ సర్కిల్ సెటిలర్స్ ఫోరం సభ్యులు మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం, అసమానతలు రూపుమాపి, అణగారిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయానికి డా. అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని, అంబేద్కర్ ఆశయాలను ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేయాలని పిలుపునిస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితోనే బిఎస్ఎఫ్ స్థాపించామని, బోడుప్పల్ సర్కిల్ పరిధిలో గల ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, రాజకీయాలకతీతంగా సమాజంలో జరుగుతున్న అన్యాయాల, అక్రమాలపై పోరాడుతామని, త్వరలో పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేసుకొని భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ ఎఫ్ సభ్యులు ఎడ్ల శ్రీనివాస్, కత్తి వెంకటరెడ్డి, శత్రుఘ్న, అమర్ లింగారెడ్డి, బజ్జూరు శ్రీనివాస్ గుప్తా, ఉపేందర్ గౌడ్, తిరుపతి యాదవ్, ఆనంద్ గౌడ్, శ్రీనివాస్ రావు, చక్రవర్తి, రమేష్, సుధాకర్, పి శ్రీనివాస్, శిరీష్, క్రిష్టయ్య, వెంకటస్వామి, అంజయ్య, మహబూబ్ అలీ అనేకమంది నాయకులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.




## కరీంనగర్‌లో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు


**(శరత్ రావు, ప్రజాతీర్పు కరీంనగర్ బ్యూరో) ఏప్రిల్ 14**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా కరీంనగర్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ సత్తు మల్లేష్, డి.సి.సి కార్యాలయంలో జరిగిన నివాళి కార్యక్రమంలో పాల్గొన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మరియు డి.సి.సి అధ్యక్షులు మేడిపల్లి సత్యం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అర్బన్ డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ అంజన్ కుమార్, అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్తు మల్లేష్ అంబేడ్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, "డాక్టర్ అంబేడ్కర్ రాజ్యాంగ నిర్మాతగా దేశానికి బలమైన పునాది వేశారు. ఆయన ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి" అని పేర్కొన్నారు. మరియు, "కరీంనగర్ జిల్లాలో అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ, అంబేడ్కర్ ఆశయాలను ఆచరణలోకి తీసుకువస్తాం. గ్రంథాలయాల ద్వారా విద్యార్థులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

## డంపింగ్ యార్డ్ రద్దు చేస్తారా లేక మమ్మల్ని బలి తీసుకుంటారా

- డంపింగ్ యార్డ్ రద్దు చేసే వరకు మా పోరాటం ఆగదు
- బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవల్లి కొండల్ రెడ్డి

**హుజురాబాద్, ఏప్రిల్ 14 (ప్రజాతీర్పు)**



హుజురాబాద్ సమీపంలో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ రద్దు చేస్తారా లేక మమ్మల్ని బలి తీసుకుంటారా అంటూ బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవల్లి కొండాల్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష నాయకులు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు సోమవారం నాటికి 22వ రోజుకు చేరుకున్నాయి. కాగా స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈ దీక్షలకు మద్దతుగా తెలిపారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడారు. డంపింగ్ యార్డ్ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ తో భవిష్యత్ తరాలకు తీరని నష్టం జరుగుతుందన్నారు. ప్రజలు డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ఇది ప్రజల జీవిత సమస్య అని, నిజంగానే ఇక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటయితే ప్రజలు ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టమవుతుందని, రైతులు మహిళలు పిల్లలు ఇబ్బందులు పడతారన్నారు. పశుపక్షాదుల ఉనికి సైతం ప్రశ్నార్థకమవుతుందని పర్యావరణం దెబ్బతింటుందని, ప్రజలు ముక్తకంఠంతో డంపింగ్ యార్డ్ వద్దని కోరుకుంటున్నారన్నారు. హుజురాబాద్ గడ్డ పోరాటాల అడ్డ.. నాడు తెలంగాణ రాష్ట్ర సాధనలో హుజురాబాద్ ప్రాంతం కీలకపాత్ర పోషించింది.. ఈ ప్రాంతానికి పోరాటాలు కొత్త కాదు" అని ఆయన ఉద్వేగంగా అన్నారు. పార్టీలకతీతంగా ప్రజలంతా డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, వంగల హనుమంతు గౌడ్, జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జయపాల్ రెడ్డి, ఓసి జెఏసి జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, నాయకులు తోట రాజేంద్రప్రసాద్, పుల్లూరి ప్రభాకర్ రావు, వర్దినేని రవీందర్రావు, మంద రమేష్ (ఆర్కే), గందె శ్రీనివాస్, ప్రతాప తిరుమల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కటుకూరి మల్లారెడ్డి, కానుగంటి శ్రీనివాస్, కందుగుల ఉపసర్పంచ్ మంద సతీష్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**సిద్దిపేట ఏప్రిల్ 14 (ప్రజాతీర్పు)**




సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సీపీ సాధన రష్మీ పెరుమాళ్, ఏసీఎల్బీ అబ్దుల్ రహమాన్, డీఆర్ఓ నాగరాజమ్మ, ఆర్డీఓ సదానందం తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సభ వేదికపై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో మొదటగా ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక లో భాగంగా మూడవ వారంలో అరైవ్ - అలైవ్ లో భాగంగా రహదారి భద్రత పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గొప్ప నాయకుడిగా ఎదగడం ఒక్కరోజులో సాధ్యం కాదని, ఎన్నో కష్టాలను అధిగమిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బంగారం, ఇనుములతో నగలు, వస్తువులు తయారు చేయడంలో ఎంత కఠిన శ్రమ అవసరమో, అదే విధంగా మనం ఉత్తమ వ్యక్తులుగా ఎదగడానికి కృషి చేయాలని సూచించారు. అంబేద్కర్ సామాజికంగా, ఆర్థికంగా ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నప్పటికీ, తన సంకల్పంతో ఉన్నత స్థాయికి ఎదిగి కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. భారత రాజ్యాంగంలో పౌరులకు ఉన్నతమైన హక్కులను కల్పించి, అన్ని వర్గాల ప్రజలకు సమాన ఓటు హక్కు అందించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన మహనీయుడు అని పేర్కొన్నారు. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహోన్నత నాయకుడని అన్నారు. ఆయన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం "భారతరత్న" పురస్కారం అందజేసిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో అందరికీ సమాన గౌరవం కల్పించాలనే ఉద్దేశంతో, విభిన్న పరిస్థితులలో ఉన్నవారు సమానంగా పోటీపడలేరని భావించి రిజర్వేషన్ విధానాన్ని ప్రవేశపెట్టిన దూరదృష్టి గల నాయకుడు అంబేద్కర్ అని వివరించారు. అందరికీ సమాన విద్యా, ఆరోగ్య అవకాశాలు కల్పించినప్పుడు మాత్రమే రిజర్వేషన్ పై పునరాలోచించాలని, సమాజంలో వివక్ష తగ్గుతుందని అన్నారు. అంబేద్కర్ అనేక చట్టాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు ఆర్థిక రంగంలో కూడా విశేష కృషి చేసి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపనలో ఆలోచనాత్మక మార్గదర్శకుడిగా నిలిచారని తెలిపారు. సమాన వేతన విధానానికి పునాది వేసిన మేధావి అని కొనియాడారు. ప్రపంచ మేధావులలో గుర్తింపు పొందిన అంబేద్కర్ మన దేశానికి చెందిన వ్యక్తి కావడం గర్వకారణమని పేర్కొంటూ, ఆయన జీవిత చరిత్రను తెలుసుకొని పోరాట స్ఫూర్తిని ఆచరణలో పెట్టి ప్రతి ఒక్కరూ సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. సీపీ సాధన రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరించి సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. ఆయన జీవితంలో ఉన్న మంచి విలువలను స్వీకరించి ప్రతి ఒక్కరూ సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ఏసీఎల్బీ అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ, అంబేద్కర్ జీవితంలో నుంచి ఓర్పు, పట్టుదల, బాధ్యత వంటి గుణాలను అలవరచుకోవాలని తెలిపారు. అనంతరం ఎస్సీ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థిని కళాంజలి ప్రార్థిని (లిటిల్ మిస్ ఇండియా రన్నర్-అప్)ను శాలువాతో సత్కరించారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రోత్సాహకాలు అందజేశారు. అలాగే అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతులు, క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పి. రాములు, సాకీ ఆనంద్, కె. రవీందర్, బయ్యారం ఇస్తారి, లింగంపల్లి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, సంఘ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.



## మసీద్‌బండలో అంబేద్కర్ ఘనంగా జయంతి

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 14 (ప్రజా తీర్పు)**

భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయానికి మార్గదర్శి అయిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మసీద్ బండ గ్రామంలోని విగ్రహానికి పూలమాల వేసినమసుమంజలరిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కోట్లాది పీడిత, అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగునింపిన మహానేత అని కొనియాడారు. సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే విలువలను భారత సమాజానికి అందించిన గొప్ప దార్శనికుడిగా అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ గారి కృషి అపారమని, ప్రతి భారతీయుడు గౌరవించే ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆయనే పునాది వేశారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో వర్గీకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేశారని అన్నారు. తద్వారా అందరికి సమాన హక్కులు, అవకాశాలు లభిస్తాయని తెలిపారు. దళితుల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని గుర్తు చేశారు. సభాపతి స్థానాన్ని దళితవర్గానికి కేటాయించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తన చిత్తశుద్ధిని చాటుకుంది అని అన్నారు. 42% రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం పొందామని తెలిపారు.విద్య, హక్కులు, అవకాశాల్లో సమానత్వం సాధించడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని చెప్పారు.ఈ జయంతి సందర్భంగా మసీద్ బండ లోని మాదిగ శక్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక డీఎస్పీ వెంకటేశ్వర్లు , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రదీప్, సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్,మారబోయిన మహేష్ కుమార్ యాదవ్ డివిజన్ సెక్రటరీ ఎండి. అజామ్, ఐవైసీ డివిజన్ ప్రెసిడెంట్ కోడిచర్ల మహేందర్ గోపాల్ , ఎండి ఇమ్రాన్ నాగరాజ్ విజయ్ ఆకాష్ రోహిత్ గౌడ్ లావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## బోడుప్పల్,కాలనీ సంక్షేమ సంఘాల సమైక్య ఆధ్వర్యంలో, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు.

**బోడుప్పల్, ఏప్రిల్ 14 (ప్రజాతీర్పు)**

బోడుప్పల్ కాలనీ సంక్షేమ సంఘాల సమైక్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో, ఫెడరేషన్ కార్యాలయంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు ముఖ్య అతిథిగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాపోలు రాములు మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని, సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యత వంటి విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారానే సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.ఈ వేడుకలలో భాగంగా ఫెడరేషన్ కుటుంబ సభ్యులు ఫెడరేషన్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జయభేరి నినాదాలతో, అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలతో ఊరేగింపు ఘనంగా కొనసాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తామని, సమాజంలో సమానత్వం, సోదరభావం నెలకొల్పేందుకు కృషి చేస్తామని ఫెడరేషన్ సభ్యులు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, ఫెడరేషన్ వైస్ చైర్మన్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,అధ్యక్షుడు అబ్రహం లింకన్, ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి, కోశాధికారి బజ్జురి శ్రీనివాస్ గుప్తా ఫెడరేషన్ కుటుంబ సభ్యులు, కాలనీవాసులు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరితంగా, గౌరవప్రదంగా కొనసాగింది.

# మహనీయుడు మానవీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్

**చిగురుమామిడి, ఏప్రిల్14 (ప్రజాతీర్పు)**




అంబేద్కర్ మానవీయుడు,దేశంలో సామాజిక సమానత్వం కోసం పోరాడిన దర్శనికూడని పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కొనియాడారు.మండలంలోని చిగురుమామిడి, ఇందుర్తి,చిన్న ముల్కనూరు, బొమ్మనపల్లి రేకొండ, వివిధ గ్రామాల్లో ఆయా గ్రామ పంచాయతీ పాలకవర్గాలు,అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ జయంతి ఉత్సవాల సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలు,చిత్రపటాలకు వివిధ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు పూలు పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు.నవాబుపేటలో అంబేద్కర్ జయంతిని గ్రామ పంచాయతీ సర్పంచ్ గుళ్ళ రజిత రాజు,పాలక వర్గం,అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వక్త ప్రముఖ కవి,రచయిత సామాజిక చైతన్యవంతుడు పొన్నాల బాలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తనను తాను పట్టించుకునే వారికి ఏ బాధ ఉండదు కానీ సమాజాన్ని పట్టించుకునే వారికి అన్ని బాధలతో పాటు మనశ్శాంతి ఉండదన్నారు.నిరంతరం సమాజం కోసం కృశించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని,మహనీయులు సమాజం కోసం నిరంతరం పోరాటం చేసినవారన్నారు. బుద్ధుడు, జ్యోతిరావు పూలే వంటి సామాజిక హితం కోసం పోరాడిన మహనీయులను ఆదర్శంగా తీసుకొని సమాజంలో సమానత్వం కలిగేలా పోరాటం చేసిన సామాజికవేత్త బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు.ప్రజలు మూఢనమ్మకాలను వదిలేసి భవిష్యత్ అభివృద్ధి దిశగా సాగాలన్నారు.సమాజంలో మానవత్వంతో ప్రజలు మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని జీవించాలన్నారు.అంబేద్కర్ దేశ ప్రజలందరి కోసం లింగ కుల వర్గ వివక్ష లేకుండా ఉండాలనే సంస్కరణలు చేశారన్నారు.ప్రతీ ఒక్కరు విద్య అభ్యసించి గౌరవంగా బతకాలన్నారు.పీడిత బహుజన ప్రజలు సంఘటితమై ప్రశ్నించే పోరాటతత్వం నేర్చుకోవాలన్నారు.ఈ ఆధునిక కాలంలో మహనీయుల భావాలు ఆశయాలవైపు సాగుతూ సాహిత్యంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచి సమాజ నిర్మాణానికి ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బి సంపత్,వార్డు సభ్యులు పి తిరుపతి,బి విజేత,ఎ సుజాత,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బోయిని సంపత్, బీఎస్పీ నియోజకవర్గ నాయకుడు బోయిని బాబు, డీఎస్పీ జిల్లా నాయకుడు తాళ్ళ నరేష్, ఎంఆర్పిఎస్ జిల్లా నాయకుడు ఎడెల్లి సంపత్,మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్,బీసీ సంఘం నాయకుడు గుళ్ళ కనకయ్య,రెడ్డి సంఘం నాయకుడు కూతురు వెంకటరెడ్డి,ప్లంబర్ ఎలక్ట్రీషియన్ పెయింటర్ యూనియన్ సంఘం అధ్యక్షుడు బోయిని విజయ్.అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు బోయిని ఆదిమల్లయ్య, బాబు,శ్రీనివాస్, వివిధ కుల సంఘాల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటిద్దాం - ప్రాణాలను కాపాడుదాం

## ధర్మపురి సీఐ ఎ.రాంనర్సింహరెడ్డి

**ఎలుక భగవాన్, ప్రజాతీర్పు ఎండపల్లి) ఏప్రిల్ 14**




డా,, అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని,రోడ్డు భద్రత కార్యక్రమం లో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు,జగిత్యాల డి.ఎస్.పి రఘు చందర్ సూచనలతో, 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా మంగళవారం కొత్తపేట గ్రామంలో అరైవ్-ఆలైవ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ధర్మపురి సీఐ ఎ.రాంనర్సింహరెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పిస్తూ పలు సూచనలు గ్రామస్తులకు తెలియజేశారు. రోడ్డుపైన ప్రయాణించే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచిస్తూ, మద్యం సేవించి వాహనం నడుపరాదని, కారు డ్రైవింగ్ చేసేవారు సీట్ బెల్ట్ తప్పకుండ ధరించాలని, అతివేగం నివారించడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని, ఈ నిర్ణయాన్ని ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పట్ల అవగాహన ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో, అధికారుల తో కలిసి రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించినారు, అనంతరం రోడ్డు భద్రత గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై పి.ఉదయ్ కుమార్ , మాజీ పిఎసిఎస్ చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి, సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం, తహశిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవోకృపాకర్, మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు, కొత్తపేట గ్రామ కార్యదర్శి, ఆశావర్కర్లు, కారోబార్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ జయంతి సందర్భంగా జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ ఇంటికి కేఎల్ఆర్

**(వై యాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం) ఏప్రిల్ 14**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి విచ్చేశారు. గ్రామస్తులు ఘన స్వాగతం పలికిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం సీనియర్ జర్నలిస్టు చిక్కిరి శ్రీకాంత్ నివాసానికి వచ్చి పలు సమస్యలపై అడిగి తెలుసుకోవడం జరిగింది త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో...మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, మరియు మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ కావలి దశరథ, గణపురం రాజు గ్రామ శాఖ అధ్యక్షులు మరియు ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు, ఎండి అన్వర్ గ్రామ శాఖ వైస్ ప్రెసిడెంట్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గాజులపల్లి నరసింహ మాజీ వార్డు సభ్యులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కొత్తపల్లి సిద్ధులు గౌడ్ మాజీ వార్డు సభ్యులు, కావలి శ్రీశైలం, ఎండి షాకెర్ మండల్ ఎన్ఎస్ఈఐ ప్రెసిడెంట్, ఎండి అబ్బాస్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కుండే ఈశ్వరయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు అభిమానులు అంబేద్కర్ సంఘం నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరి వాడు కాదు, అందరివాడు సిఐటియు నేత గాంధార.

- పోచారం సర్కిల్‌లో అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వహణ - జిహెచ్ఎంసి కార్మికుల నివాళులు.

**ఘట్కేసర్, ఏప్రిల్ 14 (ప్రజాతీర్పు)**



మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ ఎనిమిదవ వార్డు రాజీవ్ గృహకల్ప లో పోచారం సర్కిల్ సిఐటియు అధ్యక్షులు గాంధారి అశోక్ ఆధ్వర్యంలో ఆర్ జి కె కాలనీ జిహెచ్ఎంసి కార్మికులతో కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా గాంధారి అశోక్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో మహానుభావులలో ఒకరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన రాజ్యాంగ నిర్మాతనే కాదు సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన గొప్ప సామాజిక సంస్కర్త అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు నేడు మనం అనుభవిస్తున్న హక్కులు అన్నీ కూడా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే సాధ్యమయ్యాయని అన్నారు ఈరోజు భారతదేశ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఎదగడానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి కారణం సమాజంలో మార్పు కోసం అణగారిన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన విశ్వ మానవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మా సిఐటియు పక్షాన జిహెచ్ఎంసి కార్మికుల పక్షాన ఆయనకు మనస్ఫూర్తిగా జోహార్లు అర్పిస్తూ యువత ఆయన చూపిన మార్గంలో నడిచి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పోచారం సర్కిల్ సిఐటియు అధ్యక్షులు గాంధారి అశోక్ అన్నారు ఈ కార్యక్రమంలో కార్మికులు ఆర్ కళావతి ఎస్ శాంత జీ శ్రావణి సిహెచ్ ఎల్లమ్మ ఐలమ్మ మౌనిక జి కిరణ్ సిహెచ్ లింగస్వామి ఎస్ నరసింహ యు శివ జమ్మన్న శివా బసవయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు.

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్14**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తడగొండ విజయ్, ప్రధాన కార్యదర్శి మద్దూరి నవీన్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులు గా మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్, సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి,ఉపసర్పంచ్ గురిజాల బుచ్చిరెడ్డి, ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి,పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలోని అసమానతలను తొలగించి, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని, విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చెవులమది సంతోష్ సంఘ సభ్యులు,బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షులు జేరిపోతుల కొమురయ్య సంఘ సభ్యులు,గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు మరియు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి

**రామడుగు, ఏప్రిల్ 14 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండలంలోని రామడుగు, రామచంద్రపూర్ గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి ముదిరాజ్, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ లు మాట్లాడుతూ బాబాసాహెబ్ ఆశయాలను గౌరవిస్తూ ఆయన చూపిన మార్గంలో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజ అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషిని స్మరించుకుంటూ, సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛకు ఆయన ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి దిశానిర్దేశం చేసి, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత నాయకుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని, సమానత్వ సమాజ నిర్మాణం కోసం ఆయన కలలు కన్న భారతదేశాన్ని నిర్మించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను పాటిస్తూ సమాజానికి సేవ చేయాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, సర్పంచ్ కడారి రాజేష్ కన్నా, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, దళిత మరియు యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై భీమ్ నినాదాలతో ఉత్సాహంగా వేడుకలను నిర్వహించారు.



# ఎండపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ కు ఘన నివాళులు

**ఎలుక భగవాన్, ప్రజాతీర్పు ఎండపల్లి) ఏప్రిల్ 14**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని మండల కేంద్రంలోని ప్రధాన కూడలి లో భారత రాజ్యాంగ నిర్మాత, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మండలం లోని బీసీ ఎస్సీ కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం సర్పంచ్ సునీత జలంధర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం రచించింది ఏ ఒక్క కులానికో,మతానికో పరిమితం కాదని, అంబేద్కర్ అందరి వాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, తహసిల్దార్ అనిల్ కుమార్, మండల అభివృద్ధి అధికారి కృపాకర్, ఎండపల్లి ప్యాక్స్ మాజీ చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి, బిజెపి ధర్మపురి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు యాదవ్, అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి వెల్గటూర్ మండల మాజీ అధ్యక్షుడు మామిడిపల్లి ప్రసాద్ , జిల్లా నాయకులు నక్క విజయ్, జనగామ నరేష్, ప్రజా సంఘాల నాయకులు, దళిత సంఘం నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, గ్రామ పంచాయతీ పాలకవర్గం, ఆయా దళిత సంఘాల నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నాటు సారా తయారీ కేంద్రాలపై పోలీసుల మెరుపు దాడులు

**హుస్నాబాద్, ఏప్రిల్ 14 (ప్రజాతీర్పు)**

నాటు సారా కేంద్రాలపై పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. సిద్దిపేట జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ శ్రీనివాసమూర్తి ఆదేశాల మేరకు నాటు సారా తయారు చేస్తున్నారనే సమాచారంతో మంగళవారం తెల్లవారుజామున అక్కన్నపేట మండలం మల్ చెరువు తండా, దుబ్బ తండా, కపూర్ నాయక్ తండ గ్రామాల్లోని నాటు సారా తయారీ కేంద్రాలపై డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సిద్దిపేట మరియు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ హుస్నాబాద్ స్టేషన్ పోలీసులు సంయుక్తంగా దాడులను నిర్వహించినట్లు హుస్నాబాద్ ఎక్సైజ్ సీ ఐ పవన్ తెలిపారు. ఈ దాడుల్లో రెండు లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకొని సారా తయారీకి ఉపయోగించే సుమారు 100 లీటర్ల బెల్లం పానకాన్ని పారబోశామని, పాత్రలను ధ్వంసం చేసినట్లు చెప్పారు. అలాగే నాటు సారా తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీ ఐ పవన్ మాట్లాడుతూ... నాటు సారా తయారు చేయడం, రవాణా చేయడం, ముడి పదార్థాలను అమ్మడం నేరమని అన్నారు. ఇలాంటి నేరానికి పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.



# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**హుస్నాబాద్ ఏప్రిల్14 (ప్రజాతీర్పు)**

'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ ఏసీపీ సదానందం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, హెల్మెట్ మరియు సీటు బెల్టు ధరించడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని సూచించారు. మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. అనంతరం అక్కడికి చేరుకున్న ప్రజలు మరియు వాహనదారులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. కేవలం అవగాహనకే పరిమితం కాకుండా, ప్రయాణాన్ని సులభతరం చేసే దిశగా పోలీస్ శాఖ చొరవ చూపింది. ప్రమాదాలకు నిలయంగా మారిన మిర్జాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న గుంతలను, ఎత్తుపల్లాలను గ్రావెల్‌తో చదును చేయించారు. దీనివల్ల వాహనదారులు సురక్షితంగా ప్రయాణించే అవకాశం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సి ఐ శ్రీను, స్థానిక ఎస్ఐ లక్ష్మ రెడ్డి, పోలీస్ బృందం పాల్గొన్నారు.

# సామాజిక న్యాయశీ అంబేద్కర్ చూపిన మార్గం

**మెదక్, ఏప్రిల్ 14 ( ప్రజా తీర్పు ):**

భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా మంగళవారం మెదక్ కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు , అదనపు కలెక్టర్ నగేష్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణంలో ఆయన చేసిన అపార సేవలను స్మరించుకున్నారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, విద్యా,ఉపాధి అవకాశాలు అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే కొనసాగుతున్నాయని తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆదర్శప్రాయుడని, అంబేద్కర్ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్ని ఉన్నత స్థాయిలో ఎదిగారని అందరికీ ఆదర్శప్రాయుడు అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డిఆర్డిఓ శ్రీనివాసరావు, డీఎఫ్ఓ జోజి,మున్సిపల్ చైర్మన్ కనుగుల రాధిక భూపతి రాజ్,ఆర్డీవో రమాదేవి ,టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల సంక్షేమానికి జీవితాంతం పోరాడిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్

## జాతీయ మాలమహానాడు జిల్లా బాధ్యులు ఆరె కిషోర్

**హుస్నాబాద్ ఏప్రిల్ 14 (ప్రజాతీర్పు)**

నియోజకవర్గంలోని కోహెడ మండలం సముద్రాల గ్రామంలో జాతీయ మాల మహానాడు గ్రామ శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ మాల మహానాడు సిద్దిపేట జిల్లా బాధ్యులు, హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆరె కిశోర్, రిటైర్డ్ ఆర్టీసీ కంట్రోలర్ ఆరె వెంకటయ్య హాజరై స్థానికులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిశోర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, అట్టడుగు వర్గాల సంక్షేమానికి జీవితాంతం పోరాడిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు.



అంటరానితన నిర్మూలనకు ఆయన చేసిన కృషి అపారమని అన్నారు. బరోడా మహారాజు సహాయంతో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఉన్నత విద్యను అభ్యసించి, అనేక డిగ్రీలు సాధించి దేశానికి సేవ చేసిన మహామేధావి అని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని, దాన్ని కేవలం 2 సంవత్సరాలు 11 నెలలు 18 రోజుల్లో పూర్తి చేసి దేశానికి అంకితం చేశారని తెలిపారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు, ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ మహిళల హక్కులు, కార్మికుల హక్కులు, చేతివృత్తి చేసుకునే వారి సంక్షేమం కోసం ఎన్నో చట్టాలు తీసుకొచ్చారని, మహిళల హక్కుల కోసం న్యాయశాఖ మంత్రిపదవికి రాజీనామా చేసిన గొప్ప నాయకుడు అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరె ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఆరె శ్రీనివాస్, ఆరె వెంకటయ్య, ఆరె లక్ష్మయ్య, ఆరె రామవ్వతో పాటు గ్రామస్తులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020